TGTEL/26/A0320




# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

గురువారం జనవరి 22, 2026 | సంపుటి :01 | సంచిక :07 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## దావోస్‌లో లైఫ్ సైన్సెస్ పాలసీని విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

### టాటా గ్రూప్ చైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. స్టేడియాల అభివృద్ధిపై ఆసక్తి

దావోస్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్-2047 లక్ష్యలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు.

హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హెూటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది.



దావోస్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం లైఫ్ సైన్సెస్ పాలసీని విడుదల చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఈ పాలసీని ఆవిష్కరించారు. 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యంగా ఈ పాలసీని విడుదల చేశారు. ఈ రంగంలో 5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళిక రూపొందించింది. ఉత్తమ పరిశోధనాభివృద్ధి, అధునాతన బయోలాజిక్స్‌కు ప్రాధాన్యం ఇవ్వనుంది. థెరపీలతో పాటు పర్యావరణహిత ఉత్పత్తులే ప్రాధాన్యంగా పాలసీని రూపొందించింది.

## అంతరిక్షం నుంచి చూస్తే..

### ఆ గొడవలు చాలా 'సిల్లీ' : సునీతా విలియమ్స్

- దృక్పథంలో మార్పు: అంతరిక్ష ప్రయాణం తన జీవితం పట్ల ఉన్న ఆలోచనా ధోరణిని పూర్తిగా మార్చివేసిందని సునీతా విలియమ్స్ పేర్కొన్నారు.
- విభేదాలు 'సిల్లీ': అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు మనుషుల మధ్య ఉండే గొడవలు, విభేదాలు చాలా చిన్నవిగా (సిల్లీగా) అనిపిస్తాయని ఆమె చెప్పారు.
- భూమి అంతా ఒక్కటే: మొదట తన మూలాలున్న భారత్, స్లోవేనియా వంటి ప్రాంతాల కోసం వెతికినా.. చివరికి భూమి అంతా ఒకటేనని, మనమంతా కలిసి మెలిసి ఉండాలని అర్థమైందని వివరించారు.



2లో

## మార్కెట్లపై బేర్ పట్టు..

### 1000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ రాజకీయ భౌగోళిక అనిశ్చితుల నేపథ్యంలో సూచీలు భారీగా పతనమవుతున్నాయి. ఉదయం 11.05 గంటల సమయంలో సెన్సెక్స్ 886 పాయింట్ల నష్టంతో 81,295 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 250 పాయింట్లు క్షణించి, 24,981 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్ ఒక దశలో 1000 పాయింట్లు కోల్పోయింది.

మార్కెట్ పతనానికి కారణాలు..

అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి విలువ అంతకంతకూ క్షణిస్తోంది.

పేజి 2లో

## ఏపీ మద్యం కేసు.. ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురుదెబ్బ



2లో

## ప్రపంచ ఆర్థిక సదస్సు..

### సీఎం రేవంత్‌తో కలిసి పాల్గొన్న చిరంజీవి



హైదరాబాద్: స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి తో కలిసి ప్రముఖ నటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న సీఎం.. సదస్సుకు రావాలని ఆహ్వానించారు. దీంతో ఆయన హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను చిరంజీవి వీక్షంచారు.

పేజి 2లో

## అభివృద్ధి అంటే భవనాల నిర్మాణమే కాదు.. ప్రజల జీవితాల్లో మార్పు: భట్టి విక్రమార్క

ధర్మపురి గ్రామీణం: తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పేజి 2లో



## జీహెచ్‌ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10న స్పష్టమైన నిర్ణయం: పొన్నం ప్రభాకర్



2లో

- నిర్ణయ గడువు: జీహెచ్‌ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10వ తేదీన ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి తెలిపారు.
- కొత్త నిర్మాణం: పరిపాలన సౌలభ్యం కోసం నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లుగా విభజించారు.
- పాలకవర్గ గడువు: ప్రస్తుత జీహెచ్‌ఎంసీ పాలకవర్గం గడువు ఫిబ్రవరి 10తో ముగియనుంది.

### తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు



హైదరాబాద్: తెలంగాణలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. రాష్ట్రంలో 47 మందిని బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎస్ఈసీ మార్గదర్శకాల మేరకు కమిషనర్లను బదిలీ చేస్తూ పురపాలకశాఖ ఉత్తర్వులు ఇచ్చింది.

### చట్టసభలకు రాని సభ్యులకు 'నోవర్క్-నోపే' అమలు చేయాలి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



అమరావతి: శాసనసభకు ఒక్క రోజు కూడా హాజరు కాకుండా కొందరు ఎమ్మెల్యేలు జీతభత్యాలు తీసుకుంటున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. పేజి 2లో

## తిరుమలలో రథసప్తమి..

### శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు!



2లో

### సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది: కిషన్‌రెడ్డి



దిల్లీ: దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు.

పేజి 2లో

## టీ20 ప్రపంచ కప్.. అది వింత అనుభవం అవుతుంది: రోహిత్ శర్మ

తొలిసారి టీ20 ప్రపంచ కప్‌నకు దూరం కావడంపై భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఎమోషనల్ అయ్యాడు. మొదటిసారి టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను పేజి 2లో



# సంపాదకీయం

## విపక్ష వైరుధ్యాలే బీజేపీ విజయ సోపానాలు

'భారత రాజకీయాల్లో కులం పోషించే సంక్లిష్ట పాత్రను గుర్తించడంలో కమ్యూనిస్టులు విఫలమయ్యారని అంగీకరించాలి. అదే విధంగా ప్రజలపై మతం ప్రభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడంలో కూడా మేము విఫలమయ్యాం. కమ్యూనిస్టులు అనుసరించే గతితార్కిక భౌతికవాదం ప్రజల చేతనలో భాగం కాలేదు' అని మరియం అలెగ్జాండర్ బేబీ గత ఏడాది పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత ఒక ఇంటర్వ్యూలో అన్నారు. కేరళకు చెందిన బేబీ హయాంలోనే ఇవాళ కమ్యూనిస్టుల ఏకైక కోట అయిన ఆ రాష్ట్రంలో సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ అధికారం కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. ఆ స్థానంలో కాంగ్రెస్ సారథ్యంలోని ఎల్‌డీఎఫ్ పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ కేరళలో పెరుగుతోన్న బీజేపీ ప్రభావాన్ని అడ్డుకోలేకపోతోంది. మతపరమైన సంప్రదాయాలు, విశ్వాసాల గురించి జనంలో ప్రస్తావించేటప్పుడు ఆచితూచి మాట్లాడాలని ప్రస్తుత కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా పార్టీ నేతలకు హితవు చెప్పారంటే కేరళలో బీజేపీ ప్రభావాన్ని ఆయన కూడా తక్కువ అంచనా వేయడంలేదనే చెప్పాలి. ఇవాళ దేశ వ్యాప్తంగా బీజేపీ విస్తరించడానికి వామపక్షల వైఫల్యమే కారణమని సీపీఎం నేతల మాటల ద్వారానే అర్థం చేసుకోవచ్చు. భారతీయ జనతా పార్టీ చరిత్రలో ప్రప్రథమంగా బిహార్‌కు చెందిన యువ నేత నితిన్ నబీ జాతీయ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెలువరించిన ప్రసంగంలో ఒక కొత్త ఉత్సాహం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. 2014లో ఢిల్లీలో అడుగుపెట్టినప్పటి నుంచీ మోదీ క్రమక్రమంగా పార్టీపై పట్టు బిగుస్తూ పార్టీ యావత్తూ తన కనుసన్నలలో నడుస్తూ, తాను ఎవరిని సూచిస్తే వారిని కిమ్మనకుండా పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నుకునేలా చేస్తున్నారు. ఇదేమీ చిన్నవిషయం కాదు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం, మహారాష్ట్రలో స్థానిక ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించిన తర్వాత సంభవించిన పరిణామమిది. ముంబైతో సహా 25 ప్రధాన నగరాల్లో బీజేపీ జయకేతనం ఎగురవేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాబోయే ఎన్నికల్లో కేరళలో కూడా బీజేపీని ప్రజలు ఆదరిస్తారన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు.కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా రాజకీయాలు మారిపోతున్నాయి. మహారాష్ట్రలో అయితే మరీ వేగంగా మారుతున్నాయి. థకరే, శరద్ పవార్ పార్టీలను చీల్చడంలో బీజేపీ విజయవంతమయింది. క్రమంగా కాంగ్రెస్ కానీ, ప్రాంతీయ పార్టీలు కానీ బీజేపీని ఎదుర్కోవడంలో విఫలమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం ఇటీవల మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో మరింత స్పష్టమైంది. ఈ పార్టీలు విఫలమయినప్పుడు దేశంలో ముస్లిం ఓటర్లు తమకొక ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తారని, ఏఐఎంఐఎం వంటి పార్టీని ఆశ్రయిస్తారని ఈ ఎన్నికలు తేల్చాయి. మహారాష్ట్రంలో థకరే, పవార్ కుటుంబాలు మొదటి నుంచీ బలంగా ఉన్న ప్రాంతాల్లో సైతం తమ పట్టును కోల్పోయాయి. మోదీ జాతీయ స్థాయిలో అడుగుపెట్టకముందు మహారాష్ట్రలో బలహీనంగా ఉన్న బీజేపీ ఇప్పుడు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర శక్తిగా మారింది. బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకమై తాత్కాలిక విజయం సాధించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ కూటమి తుడిచిపెట్టుకుపోయింది. గ్రామ పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి ప్రబల శక్తిగా ఆవిర్భవించింది. 2014కు ముందు 15 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మహారాష్ట్ర రాజకీయాల్లో తన స్థానమేమిటో తేల్చుకోలేని అగమ్యగోచర స్థితిలో ఉన్నది. గుజరాత్, బిహార్, ఒడిషాలో మాదిరి మహారాష్ట్రలో కూడా బీజేపీ అధికారం సుస్థిరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశంలో అతి పెద్ద పార్టీగా ఇప్పటికే విస్తరించిన బీజేపీ స్వాతంత్ర్యానంతరం కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి లభించిన ప్రాబల్యాన్నే సాధించిందనడంలో అతిశయోక్తి లేదు. కాంగ్రెస్, వామపక్షలు, ఇతర బీజేపీయేతర పార్టీల సైద్ధాంతిక వైఫల్యానికి ఇది నిదర్శనం.కొత్త జాతీయ అధ్యక్షుడు ఎన్నికైన సమయంలో మహారాష్ట్ర స్థానిక ఎన్నికల తర్వాత కేరళ గురించి మోదీ ప్రస్తావించడం గమనార్హం. జనవరి 23న కేరళలో పర్యటించనున్న మోదీ ఆ రాష్ట్రంలో బీజేపీ ఎంతో కొంత కాలుమోపడంపై ఉత్సాహంతో ఉన్నారనడంలో సందేహం లేదు. 1980లో బీజేపీ ఆవిర్భవించిన తర్వాత దాదాపు రెండున్నర దశాబ్దాల వరకూ కేరళలో ఆ పార్టీకి ఉనికి కూడా లేదు. 2016లో బీజేపీ తొలి అసెంబ్లీ సీటు గెలుచుకుని అనేక నియోజకవర్గాల్లో ఓట్ల శాతాన్ని పెంచుకుంది. అయిదారు కార్పొరేషన్లలో ప్రతిపక్ష స్థానం సాధించింది. 2024లో తొలి లోక్‌సభ సీటును సాధించడమే కాక 19 శాతం ఓట్లను దక్కించుకుంది. అయిదు లోక్‌సభ సీట్లలో బీజేపీకి రెండు లక్షలకు పైగా ఓట్లు లభించాయి. 11 అసెంబ్లీ సెగ్మెంట్లలో అధిక ఓట్లు సాధించగా, 9 సీట్లలో రెండవ స్థానం సాధించింది.గత ఏడాది కేరళ స్థానిక ఎన్నికల్లో తొలి మునిసిపల్ కార్పొరేషన్‌ను దక్కించుకుంది. రాష్ట్ర రాజధాని అయిన తిరువనంతపురం మునిసిపల్ కార్పొరేషన్‌లో 50 సీట్లు సాధించి 45 సంవత్సరాలుగా వామపక్ష ఫ్రంట్ గుప్పిట్లో ఉన్న అనేక స్థానాలను కైవసం చేసుకుంది. 174 గ్రామపంచాయతీలు, 4 జిల్లా పంచాయతీలు, నాలుగు సిటీ కార్పొరేషన్లు దక్కించుకున్న బీజేపీ కేరళలో దాదాపు 15 శాతం ఓట్లు సాధించగలిగింది. అన్నిటికన్నా ఎక్కువగా తిరువనంతపురంలో 23 శాతం దక్కించుకోగా, అనేక చోట్ల 19 శాతం ఓట్లను సాధించింది. క్రమంగా కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల తర్వాత బీజేపీ మూడో స్థానం కోసం ఉరకలు వేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం 33 స్థానాల్లో 30 నుంచి 65వేల ఓట్ల వరకు సాధించిన బీజేపీ ఈ సారి ఓట్ల శాతం పెంచుకుంటుందనడంలో సందేహం లేదు. ఎన్ని సీట్లు గెలుచుకుంటుందో చెప్పలేము కాని దాదాపు 40- నుంచి 60 సీట్లలో బీజేపీ దాదాపు 20 శాతం ఓట్లను సాధించే అవకాశాలు లేకపోలేదు.

ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వయనాడ్ సీటులో విజయం సాధించినప్పటికీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షల చేతుల్లో తాము రెండవసారి ఎందుకు ఓడిపోయిందీ ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ నేతలకు అర్థం కావడం లేదు. అయితే పదేళ్ల వామపక్ష ఫ్రంట్ సర్కార్ పట్ల వ్యతిరేకత మాత్రం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 20 లోక్‌సభ సీట్లు సాధించడం, గత ఏడాది స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకోవడం కేరళలో కాంగ్రెస్ పునరుత్థానాన్ని సూచిస్తోంది. సాధారణంగా అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా స్థానిక ఎన్నికల్లో తన సత్తా చూపిస్తుంది. కాని కేరళలో అలా జరగలేదంటే ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉన్నదన్నమాటే. అత్యధిక నిరుద్యోగం,

# తిరుమలలో రథసప్తమి..

### శ్రీవారి ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు రద్దు!

మొదటి పేజీ తరువాయి

తిరుమల: ఈ నెల 25న రథ సప్తమిని వైభవంగా నిర్వహించాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం తితిదే అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, తితిదే అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, లడ్డూలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

రథసప్తమి రోజున వాహన సేవల వివరాలు..

తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం

ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం

మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం

మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం

సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం

రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం

రథ సప్తమి నేపథ్యంలో స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేశారు. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలూ నిలిపివేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. తిరుపతిలో జనవరి 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతోపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తితిదే తెలిపింది.

## చట్టసభలకు రాని సభ్యులకు 'నోవర్క్-నోపే' అమలు చేయాలి: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి అనైతిక ప్రవర్తనను ఎలా సమర్థించగలుగుతామని ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో నిర్వహించిన వివిధ రాష్ట్రాల శాసనసభాపతుల సదస్సులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల పట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అనే అంశంపై అయ్యన్న మాట్లాడారు.

"కొందరు ఎమ్మెల్యేలు ఒక్క చర్చలోనూ పాల్గొనలేదు. సభకు రాకుండా జీతాలు తీసుకుంటున్నారు. అలాంటి వారిని చూస్తుంటే వేదన కలుగుతోంది. అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఉంటారా?ఇలాంటి సభ్యుల వ్యవహారశైలిని నిషేధించే నిబంధనలేవీ లేవు. చట్టసవరణ చేసి సభకు రాని సభ్యులకు 'నో వర్క్-నో పే' నిబంధన అమలు చేయాలి. అలాంటి వారిని రీకాల్ చేసేలా ప్రజలకు హక్కు కల్పించాలి" అని అయ్యన్నపాత్రుడు సూచించారు.

# మార్కెట్లపై బేర్ పట్టు..

## 1000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్

మొదటి పేజీ తరువాయి

నేటి సెషన్‌లో తొలిసారి ఏకంగా 91.28కి పడిపోయింది. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న అనిశ్చితులు, డాలర్లకు గిరాకీ పెరగడం వంటి కారణాలు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఇక, దక్షణకొరియా, జపాన్, హాంకాంగ్ వంటి ఆసియా మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. నిన్న అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి.

పసిడి పరుగులు.. ఒక్కరోజే రూ.9వేలకు పైగా పెరిగి..

విదేశీ సంస్థాగత మదుపర్లు భారత స్టాక్ మార్కెట్ నుంచి భారీగా నిధులు వెనక్కి మళ్లించడం సూచీల పతనానికి ఓ కారణం. నిన్న ఒక్కరోజే రూ.2,938.33 కోట్లు ఉపసంహరించుకున్నారు. జనవరిలో వరుసగా 11వ సెషన్‌లోనూ ఈ అమ్మకాలు కొనసాగడం గమనార్హం. మార్కెట్ అస్థిరతను కొలిచే వీఐఎక్స్ నాలుగుశాతం పెరిగి 13.22కి చేరింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలతో మదుపర్లు అప్రమత్తతో వ్యవహరిస్తున్నారు. గ్రీన్‌లాండ్ స్వాధీనానికి సహకరించని ఐరోపా యూనియన్ దేశాలపై సుంకాల ప్రకటనలు అంతర్జాతీయ వాణిజ్యంలో అంతరాయాలను కలిగిస్తున్నాయి. బ్యాంకింగ్ షేర్లు కుదేలవడం మిగతా రంగాల పైన కూడా ప్రభావం చూపుతోంది.

## జీహెచ్‌ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10న స్పష్టమైన నిర్ణయం: పొన్నం ప్రభాకర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్‌ఎంసీ విభజనపై ఫిబ్రవరి 10న ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బల్దియా విభజనలో ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. ఫిబ్రవరి 10తో జీహెచ్‌ఎంసీ పాలకవర్గం గడువు ముగియనున్న నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్, డిప్యూటీ మేయర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్లతో కలిసి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

హైదరాబాద్ మహానగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లుగా విభజించిన సందర్భంగా ఆయా జోనల్ కమిషనర్లు, సర్కిల్ అధికారులను పరిచయం చేసుకున్న మంత్రి.. ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యత ఇకపై పూర్తిగా అధికారులదేనన్నారు. పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు ఇలా ప్రతి అంశంలోనూ ప్రశ్నించేవాళ్లు ఎక్కువ అవుతారని, వారికి బదులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జోనల్ స్థాయిలో అధికారులతో పనిచేయించే బాధ్యత కమిషనర్‌దేనని అన్నారు.ഥ

## సింగరేణిపై సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

"బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల ప్రక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టింది. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారు?సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలి. సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది" అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## అభివృద్ధి అంటే భవనాల నిర్మాణమే కాదు.. ప్రజల జీవితాల్లో మార్పు: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు."జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం. వెనుకబడిన వర్గాలు చదువులు, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం తరఫున చేయాల్సిన కృషి చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు రావడం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం" అని భట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్షం నుంచి చూస్తే..

మొదటి పేజీ తరువాయి

అంతరిక్షయానం తనలో ఎంతో మార్పు తీసుకువచ్చిందని భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. అంతరిక్షం నుంచి భూమిని ఓ గ్రహంగా చూసినప్పుడు.. జీవితం పట్ల తన దృక్పథన్ని మార్చివేసిందన్నారు. పలు అంశాలపై మనుషుల మధ్య విభేదాలు, గొడవలు పడటం చాలా సిల్లీగా అనిపిస్తుందన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. 'ఐస్ ఆన్ స్టార్స్, ఫీట్ ఆన్ ది గ్రౌండ్' అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా అంతరిక్షయానంలో (రాజూఖ్పెవ ¯తీఖజవశ్రీ) తన అనుభవాలను పంచుకున్నారు."మనం అంతరిక్షనికి వెళ్లినప్పుడు ప్రతిఒక్కరు తమ ఇల్లు ఎక్కడుందని వెతకాలనే అనుకుంటారు. నా తండ్రి భారత్‌కు చెందిన వారు.. తల్లి స్లోవేనియా వ్యక్తి. అందుకే మొదట ఈ ప్రదేశాల గురించే చూశా. తొలుత నిర్దిష్ట ప్రదేశం (ఇల్లు) కోసం వెతికినా.. చివరకు భూమి అంతా ఒకటేనని తెలుసుకుంటాం. సముద్రాలు, మారుతున్న కాలాలు, ధృవాలు.. ఇలా అంతరిక్షం నుంచి అద్భుతమైన ఈ గ్రహాన్ని చూసినప్పుడు జీవితం పట్ల ఆలోచనా ధోరణి మారుతుంది.

వ్యక్తుల మధ్య విభేదాలపై మన అభిప్రాయాన్ని మారుస్తుంది. మనమంతా ఒక్కటే కదా.. కలిసి మెలసి పనిచేయాలనే భావనను కలిగిస్తుంది. అంతేకాదు.. ఓ ఇల్లాలిగా కుటుంబంలో వాదనల గురించి అర్థం చేసుకుంటా. కానీ, వాస్తవం ఏంటంటే.. అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు ఇవి సిల్లీగా అనిపిస్తాయి" అని సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. ఎప్పుడైనా దేనిగురించైనా భయపడ్డారా? అనే ప్రశ్నకు బదులిస్తూ.. చాలా విషయాలకు భయపడతానని, తాను నివాసముండే చోట ఎలుగుబంట్లు ఉన్నాయని నవ్వుతూ సమాధానమిచ్చారు.

నాసా లో దాదాపు మూడు దశాబ్దాలు పనిచేసిన సునీతా విలియమ్స్.. గతేడాది డిసెంబర్ 27న పదవీ విరమణ చేశారు. ఈ క్రమంలో మూడుసార్లు అంతరిక్షయానం చేసిన ఆమె.. 608 రోజులు ఐఎస్ఎస్‌లో ఉండి సుదీర్ఘ కాలం అంతరిక్షయానం చేసిన వ్యోమగాముల జాబితాలో చేరారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్నారు.

## ఏపీ గురించి అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం చర్చించుకుంటోంది: చంద్రబాబు

"మాది పరిశ్రమల ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఈజ్ ఆఫ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులిస్తున్నాం. పరిశ్రమలకు ప్రోత్సాహకాలిచ్చే విధానాన్ని అమలు చేస్తున్నాం. అనుమతుల నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైంలో మానిటర్ చేస్తున్నాం. విశాఖకు గూగుల్ కంపెనీ రాక ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించగలిగాం.

వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయి. రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేస్తున్నాం. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి.

30 ఏళ్ల కిందటే దేశ అభివృద్ధిలో కీలక అడుగులు పడ్డాయి. ఇప్పుడు సంస్కరణలను అందిపుచ్చుకుంటున్నాం. అవే రాష్ట్రంలోని యువతకు అవకాశాలు కల్పించాయి. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఏపీలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది నా ఆలోచన. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, ఆలోచనలను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. ఆ స్థాయిలోనే పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోంది. చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారత్‌కు లేదు. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ భారత్ అదనపు బలం" అని చంద్రబాబు అన్నారు.

# ఏపీ మద్యం కేసు.. ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దీని కోసం ట్రయల్‌కోర్టుకు వెళ్లాలని సీజేఐ ధర్మాసం సూచిస్తూ 4 వారాల గడువు ఇచ్చింది. నిందితులు ముగ్గురూ ఇప్పటికే డిఫాల్ట్ బెయిల్‌పై ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో డిఫాల్ట్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నిబంధనలు అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది.

## టీ20 ప్రపంచ కప్.. అది వింత అనుభవం అవుతుంది: రోహిత్ శర్మ

మొదటి పేజీ తరువాయి

తొలిసారి టీ20 ప్రపంచ కప్‌నకు దూరం కావడంపై భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఎమోషనల్ అయ్యాడు. మొదటిసారి టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లను ఇంట్లో కూర్చొని చూడటం తనకు వింత అనుభవం అవుతుందన్నాడు. ప్రస్తుతం రోహిత్ టెస్టులు, టీ20లకు వీడ్కోలు పలికి వన్డేలు మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 7 నుంచి 2026 టీ20 ప్రపంచ కప్ మొదలుకానుండటంతో హిట్‌మ్యాన్ గత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నాడు.

"టీ20 ప్రపంచ కప్ గురించి మేం ఇంట్లో మాట్లాడుకుంటున్నాం. ఇంట్లో కూర్చొని మ్యాచ్‌లు చూడటం వింత అనుభవం. ఈ టోర్నీ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు నేను ప్రతి ప్రపంచ కప్‌లో భాగమయ్యాను. కాబట్టి.. ఇది భిన్నంగా అనిపిస్తుంది. వరల్డ్ కప్‌ను మిస్ అయినప్పుడు మనం అందులో ఆడట్లేదు కదా అని గుర్తొస్తుంది" అని రోహిత్ (=శీప్త్రఱ ూష్ఖుతీఖు) పేర్కొన్నాడు. తన కెప్టెన్సీ ప్రయాణం గురించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిని సంతోష పెట్టలేమని.. ప్రపంచ కప్‌లకు ముందు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోక తప్పదన్నాడు. 2007 మొట్టమొదటి ఎడిషన్ నుంచి 2024 వరకు జరిగిన తొమ్మిది ప్రపంచ కప్‌ల్లో హిట్‌మ్యాన్ ఆడాడు. బంగ్లాదేశ్ ఆటగాడు షకీబ్ అల్ హసన్, రోహిత్ మాత్రమే అన్ని ఎడిషన్లలో ఆడటం విశేషం. గత ఎడిషన్‌లో రోహిత్ సారథ్యంలో భారత్ ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.

# ప్రపంచ ఆర్థిక సదస్సు..

### సీఎం రేవంత్‌తో కలిసి పాల్గొన్న చిరంజీవి


మొదటి పేజీ తరువాయి



అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ తమ కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా వీక్షంచానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సీఎం అభినందనలు తెలిపారు.చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర నిమిత్తం స్విట్జర్లాండ్ వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో సీఎం రేవంత్‌రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు.

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం జనవరి 22, 2026

## ట్రంప్ విమానానికి తప్పిన ప్రమాదం



అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ ప్రయాణిస్తున్న 'ఎయిర్ ఫోర్స్ వన్' విమానానికి ప్రమాదం తప్పింది. దావోస్ (స్విట్జర్లాండ్) పర్యటనకు వెళ్తుండగా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దాదాపు 680 ఖవీ ప్రయాణించిన ఆ ఫ్లైట్ యూటర్న్ తీసుకుని మెరీల్యాండ్లోని బేస్ ఆంథ్రూస్లో ల్యాండ్ అయిందని అధికారులు వెల్లడించారు. విమానంలో చిన్న ఎలక్ట్రికల్ ఇష్యూ వచ్చిందన్నారు. దీంతో ట్రంప్ మరో విమానంలో దావోస్ పర్యటనకు బయల్దేరారు.

## హరీష్ రావుకు మళ్లీ నోటీసులు !?



కుమారుడు విదేశాలకు వెళ్తున్నారని దిగబెట్టడానికి ఎయిర్ పోర్టుకు వెళ్లాలని హరీష్ రావు రిక్వెస్ట్ చేయడంతోనే పోలీసులు ఏడున్నర గంటల తరవాత విచారణ ముగించారు. లేకపోతే ఆయన విచారణ ఇంకా కొనసాగేది. మధ్యంతరంగా ఆయన వెళ్లిపోయారు కాబట్టి మరోసారి విచారణకు పిలుస్తామని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. విచారణ ముగిసిన తరవాత సిట్ చీఫ్ సజ్జనార్ చేసిన ప్రకటన కూడా అలాగే ఉంది. విచారణ కొనసాగుతుందని ఆయన ప్రకటించారు.హరీష్ రావు విచారణ నుంచి బయటకు వచ్చిన తరవాత రాజకీయంగా చాలా వ్యాఖ్యలు చేశారు. కానీ ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులతో టచ్ లోకి వెళ్లడం, మాట్లాడటం చేయవద్దని సిట్ సూచించింది.

హరీష్ రావు ప్రెస్మీట్ లో తడబడుతున్న సూచనలు స్పష్టంగానే కనిపిస్తున్నాయి. దానికి తగ్గ పరిణామాలు సిట్ విచారణలో జరిగాయని అనుకోవచ్చు. హరీష్ రావుతో పాటు ఈటల రాజేందర్ ఫోన్లు ట్యాప్ అయినట్లుగా ఆధారాలను సిట్ బృందం హరీష్ ముందు ఉంచి ప్రశ్నించింది. అదే సమయంలో టీవీ చానల్ అధినేతతో కలిసి ట్యాపింగులు చేయించారన్నదానికి ఆధారాలను ఆయన ముందు పెట్టి ప్రశ్నించారని చెబుతున్నారు. అయితే అవన్నీ ఫేక్ అని హరీష్ రావు వాదించి తప్పించుకునే ప్రయత్నం చేశారని అంటున్నారు. అలాంటి వాదనతో బయటపడలేదని న్యాయనిపుణులు చెబుతున్నారు.

నేడో రేపో మరోసారి హరీష్ రావుకు నోటీసులు జారీ చేయనున్నారు. సుప్రీంకోర్టు కొట్టి వేసిన కేసులో విచారణకు పిలిచారని.. బీఆరచవతీతీచస్ నేతలు ప్రచారం చేయడాన్ని సజ్జనార్ ఖండించారు. ఆ కేసు కాదని సజ్జనార్ స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తల ఫోన్లను ట్యాప్ చేసిన కేసులో హరీష్ రావును విచారణ జరిపారమన్నారు. ఈ కేసులో సుప్రీంకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని గుర్తు చేశారు. తప్పుడు ప్రచారాలు చేయవద్దన్నారు. మొత్తంగా హరీష్ రావు విచారణ తర్వాత ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావు విచారణ ఇంకా మిగిలే ఉందని క్లారిటీ వచ్చేసినట్లయింది.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు డమ్మీ చెక్ అందజేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే?



మిర్యాలగూడ నియోజకవర్గంలో యూరియా అక్రమ రవాణా చేస్తూ అడ్డంగా దొరికిన కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మెన్ నాగు నాయక్ ఈ నేపథ్యంలో తన కుమారుడి రిసెప్షన్ రద్దు చేసుకుని, నియోజకవర్గ రైతులకు యూరియా సరఫరా చేసేందుకు రూ.2 కోట్ల చెక్ సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేస్తున్నట్లు రేవంత్ రెడ్డితో ఫోటో దిగి డ్యామేజ్ కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించిన బత్తుల లక్ష్మారెడ్డి

అయితే చెక్కు అందజేసి ఐదు నెలలు గడుస్తున్నా, ఇంత వరకు రైతులకు యూరియా బస్తాలు రాకపోవడంపై నియోజవర్గంలో మొదలైన చర్చలు

అసలు ఎమ్మెల్యే ఇచ్చిన డబ్బులు జమ చేశారా, చేస్తే యూరియా ఎందుకు రావడంలేదు అంటూ నిలదీస్తున్న రైతులు

రైతులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండ దాటివేసిన ఎమ్మెల్యే, అసలు తమకు ఎలాంటి సమాచారం లేదని చెప్తున్న అధికారులు

దీంతో అసలు చెక్కు ఒరిజినలేనా లేక డ్యామేజ్ కంట్రోల్ కోసం డమ్మీ చెక్ ఇచ్చారా అంటూ చర్చించుకుంటున్న నియోజకవర్గ ప్రజలు

## చిరంజీవి దావోస్ కి ఎందుకు వెళ్లారు



స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రతి ఏటా జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగ్గజ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొంటుంటారు. ఆ క్రమంలోనే ఈ ఏడాది దావోస్ కు ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎంపీ టీజీ భరత్, పలువురు అధికారులౌతెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఇందులో పెద్ద విశేషం ఏముంది అనుకోకండిొరేవంత్ పక్కన టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ఉండడమే విశేషం.

అవును, దావోస్ లో డబ్ల్యూఈఎఫ్ సదస్సులో చిరు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జాయిన్ ది రైజ్ కార్యక్రమంలో తెలంగాణ విజన్ ప్రజెంటేషన్ ను చిరు ఆసక్తిగా తిలకించారు.

ఆ తర్వాత రేవంత్, మంత్రులతో కలిసి విందు భోజనం కూడా చేశారు. అయితే, దావోస్ టూర్ కు ఏమాత్రం సంబంధం లేని చిరంజీవి అక్కడకు ఎందుకు వెళ్లారు అన్న విషయంపై మాత్రం క్లారిటీ లేదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

డిసెంబర్ 2025లో జరిగిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగతి తెలిసిందే. దీంతో, చిరు తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెడతారా అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

## దానిమ్మకు రికార్డు ధర

కొంతకాలంగా గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న దానిమ్మ రైతులకు మంచి రోజులొచ్చాయి. మహారాష్ట్ర, గుజరాత్? రాష్ట్రాల్లో దిగుబడులు ఆలస్యం కావడంతో ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం నాణ్యతను బట్టి టన్ను రూ.2 లక్షలకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. మూడు నెలల క్రితం రూ.50 వేలు, నెల క్రితం రూ.లక్ష నుంచి రూ.1.10 లక్షలు పలికింది. రాష్ట్రంలో 15,422 హెక్టార్లలో పంటను సాగు చేస్తుండగా 3.85 లక్షల టన్నుల దిగుబడి వస్తోంది. అత్యధికంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 11 వేల హెక్టార్లలో దానిమ్మ పండిస్తున్నారు. స్థానికంగా ఫ్రూట్? కవర్స్, ప్లాంట్? కవర్స్? విధానంతో దానిమ్మ పండ్ల నాణ్యత పెరిగిందని అధికారులు చెబుతున్నారు.

## చలాన్ల వసూలు కోసం తాళం లాక్కోవద్దు

వాహన చలాన్లపై ట్రాఫిక్ పోలీసులకు రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశా లు జారీ చేసింది. పెండింగ్ చలాన్ల కోసం వాహనదారులను బలవంతం చేయవద్దని తేల్చి చెప్పింది.

వాహనాల తాళాలు లాక్కోవడం, సీజ్ చేయడం స రికాదంది. స్వచ్ఛందంగా చెల్లిస్తేనే చలాన్లు వ సూలు చేయాలని, లేకపోతే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. సికింద్రాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి బకాయి జరిమానాలను వసూలు చేయడానికి పోలీసులు అనుసరిస్తున్న తీరుపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం విచారించిన హైకోర్టు ధర్మాసనం పోలీసు లు ఏదయినా చర్యలు తీసుకోవాలంటే అందుకు తగిన ప్రక్రియను అనుసరించాలని తెలిపింది. పి టిషనర్ తరుపున న్యాయవాది విజయ్ గోపాల్ వా దనలు వినిపించారు. పిటిషనర్‌కు ట్రిపుల్ రైడింగ్ చేసినందుకు రూ.1,235 జరిమానా విధించార ని, అయితే చట్టాన్ని ఉల్లంఘించినట్లు నిర్ధిష్టమయి న ఆధారాలు



పేర్కొనకపోవడంతో చలాన్ చట్టపరంగా చెల్లదని న్యాయవాది వాదించారు. మోటా రు వాహనాల చట్టం 1988 ప్రకారం, ట్రిపుల్ రై డింగ్?కు జరిమానా రూ.100 నుండి రూ.300 మ ధ్య ఉంటుందని కోర్టుకు తెలిపారు. మోటారు వాహనాల చట్టానికి 2019లో జరిగిన సవరణలను రాష్ట్రం ఆమోదించనందు వల్ల అధిక జరిమానాలు విధించలేరని న్యాయవాది కోర్టుకు దృష్టికి తీసుళ్లారు. దీంతో పాటు పోలీస్ సిబ్బంది ప్రభుత్వం ధృవీకరించిన నిఘా కెమెరాలకు బదులుగా వ్యక్తిగత మొబైల్ ఫోన్లు, హ్యాండ్ కెమెరాలు, ఇతర ధృవీకరించబడని పరికరాలను జరిమానాలకు ఉపయోగిస్తున్నారని కోర్టుకు తెలిపారు. కాగా, ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి చలాన్ల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, ఆటోమేటిక్?గా బ్యాంకు ఖాతా నుండి కట్ అయ్యేలా చూడాలని చెప్పారు. ఈ క్రమంలో పెండింగ్ చలాన్లు వసూలుకు బలవంతం చేయవద్దని కోర్టు చెప్పడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, గత సంవత్సరం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి రూ.239.37 కోట్ల చలాన్లు విధించారు. ఇందులో వాహనాలను ఆపి ట్రాఫిక్ పోలీసులు విధించిన చలాన్లు 10,27,335 ఉండగా, ఇ చలాన్లు 25,93,152 ఉన్నాయి. ఈ రెండు రకాల చలాన్ల మొత్తం విలువ రూ. 239.37 కోట్లు అని వార్షిక నివేదికలో వెల్లడయింది.

## ఎన్టీఆర్ విగ్రహంపై కులచిచ్చు -- ఇప్పుడా కళ్లు తెరిచేది?

అమరావతిలోని నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం నిర్మాణం విషయంలో కొంత కాలంగా సోషల్ మీడియాలో దుమారం రేగుతోంది. కొంత మంది రూ.1750 కోట్లు అని విమర్శలు చేస్తూంటే.. మరికొంత మంది కులాల పరమైన వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. జనసేన ముసుగులో వైసీపీకి చెందిన వారు ఈ కుట్రల్ని అమలు చేస్తున్నారు. ఎన్టీఆర్ ను దూషించడం దగ్గర నుంచి చాలా చేస్తున్నారు. కొంతకాలంగా ఇది జరుగుతున్నా ఇప్పుడు ప్రభుత్వం స్పందించింది. ఎన్టీఆర్ విగ్రహం పేరుతో ఎవరైనా దూషణలకు పాల్పడినా.. కుల చిచ్చు పెట్టినా సీరియస్ గా తీసుకుంటామని హెచ్చరికలు పంపింది. అయితే ఈ స్పందన ఇప్పటికే చాలా ఆలస్యం అయిది.



నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడు కాదు.. అమరావతి మాస్టర్ ప్లాన్ లోనే ఆ విగ్రహాన్ని పెట్టారు. అప్పట్లో ఆగిపోయింది. ఒక్క ఎన్టీఆర్ విగ్రహం మాత్రమే కాదు.. పలు చోట్ల అంబేద్కర్, పొట్టి శ్రీరాములు ఇలా పలువురు మహనీయుల భారీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. జగన్ సీఎం అయ్యాక అంబేద్కర్ విగ్రహం అక్కడ ఉండకూడదని.. విజయవాడలోని రద్దీ ప్రాంతంలోని గ్రౌండ్స్ లో హడావుడిగా కట్టించారు. ప్రభుత్వం మారిన మళ్లీ మాస్టర్ ప్లాన్ ప్రకారం యధావిధిగా విగ్రహాల నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రక్రియ ప్రారంభించారు. ఓ సందర్భంలో ఈ విగ్రహం ఏర్పాటుకు రూ. 1750 కోట్లు ఖర్చవుతాయని మంత్రి నారాయణ అన్నారు. అందుకే దాన్ని పట్టుకుని కొంత మంది కులపరమైన వ్యాఖ్యలతో వస్తున్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నిధులు ఎలా సమీకరించాలన్నది ఇంకా నిర్ణయించలేదు. సీఆర్డీఏ కట్టడం లేదు. పీపీపీ విధానంలో కట్టేలా ప్లాన్ చేస్తున్నారు. పూర్తిగా ప్రైవేటు సంస్థతో కట్టించి.. నిర్వహణ కూడా ఆ సంస్థకే అప్పగించనున్నారు. ప్రజాధనం వెచ్చించడం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అయినా సరే తప్పుడు ప్రచారాలతో చాలా మంది ప్రభుత్వంపై దాడి చేస్తున్నారు. దీనికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. కానీ ఇప్పటికే ఆలస్యం అయిందన్న భావన వినిపిస్తోంది. కుల చిచ్చు పెట్టిన వాళ్లపై తక్షణం కేసులు పెడితే మిగిలిన వారు దారికి వస్తారని అంటున్నారు.

## చిన్న వార్త పత్రికలను తెలంగాణ ప్రభుత్వమే ఆదుకోవాలి సుందర్ కల్లూరి

**- తెలంగాణ ప్రభుత్వానికి చిన్న వార్తపత్రికలంటే చిన్నచూపెందుకు**

**-చిన్న వార్త పత్రికలకు ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు, ప్రభుత్వ ప్రకటనలు(గవర్నమెంట్ అడ్స్) అక్రెడిటేషన్?లు ఇవ్వాలి.**

**- పేపర్ ఖర్చులు, ప్రింటింగ్ ఖర్చులకు ప్రత్యేక సహాయ నిధులు కేటాయించాలి**

**- తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కల్లూరి సుందర్ డిమాండ్**

హైదరాబాద్ : ప్రింట్ మీడియా సంక్షోభం, డిజిటల్ మీడియా పోటీ, పేపర్ ధరలు పెరగడం వల్ల చిన్న వార్త పత్రికలు కష్టాల్లో ఉన్నాయంటూ వాటిని పూర్తిగా ప్రభుత్వమే ఆదుకోవాలంటూ తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ




సంఘం(టీ జె ఎస్ ఎస్) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీ జె ఎస్ ఎస్ ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి మాట్లాడుతూ, చిన్న పత్రికలు స్థానిక సమాచారాన్ని వ్యాప్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతాయన్నారు.

గ్రామీణ సమస్యలు, ప్రజలకు అందించి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. స్థానిక వ్యాపారాలకు చవకైన ప్రకటనలు అందించి ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయని, పెద్ద మీడియా చూడని గ్రామీణ సమస్యలను ముందుగా బయటపెడతాయని అలాంటి చిన్న వార్తపత్రికలను తెలంగాణ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చిన్న వార్త పత్రికలను, ప్రభుత్వ ప్రకటనలు (గవర్నమెంట్ అడ్స్), అక్రెడిటేషన్?లు, ప్రెస్ క్లబ్ సభ్యత్వాల ద్వారా ఆదుకోవాలని, పేపర్ ఖర్చులు, ప్రింటింగ్ ఖర్చులకు ప్రత్యేక సహాయ నిధులు కేటాయించాలని సుందర్ కల్లూరి డిమాండ్ చేశారు.

## భారత్-పాక్ అణు యుద్ధాన్ని ఆపా.. 10 మిలియన్ల మందిని కాపాడా: ట్రంప్ నోట మళ్లీ అదే మాట

**- గతేడాది సైనిక ఘర్షణపై మరోసారి ప్రస్తావించిన అమెరికా అధ్యక్షుడు**

**- ఇది తన ప్రభుత్వ ఘనతగా పేర్కొన్న వైట్‌హౌస్**

**- ట్రంప్ వాదనను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం**

**- మూడో దేశం మధ్యవర్తిత్వం లేదని స్పష్టీకరణ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతేడాది భారత్, పాకిస్థాన్ మధ్య అణు యుద్ధం జరగకుండా తానే నివారించానని ఆయన పునరుద్ఘాటించారు. తన రెండో విడత అధ్యక్ష పదవిలో తొలి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. గతేడాది మే నెలలో 'ఆపరేషన్ సిందూర్' అనంతరం ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు తానే జోక్యం చేసుకుని శాంతిని నెలకొల్పానని ట్రంప్ అన్నారు.



"పాకిస్థాన్, భారత్ తీవ్రంగా ఘర్షణ పడ్డాయి. వారు అణు యుద్ధానికి వెళ్లేవారని నా అభిప్రాయం. పాక్ ప్రధాని ఇక్కడికి వచ్చి, 'అధ్యక్షుడు ట్రంప్ 10 మిలియన్ల మంది ప్రాణాలను కాపాడారు' అని చెప్పారు" అని ట్రంప్ వివరించారు. ఇదే విషయాన్ని వైట్‌హౌస్ కూడా అధికారికంగా ప్రకటించింది. "365 డేస్‌లో 365 విజయాలు" పేరుతో విడుదల చేసిన ప్రకటనలో... భారత్-పాక్ మధ్య శాంతిని నెలకొల్పడం ట్రంప్ ప్రభుత్వ కీలక దౌత్య విజయాల్లో ఒకటని పేర్కొంది.

**ఖండించిన భారత్**

అయితే, ట్రంప్ వాదనలను భారత ప్రభుత్వం తీవ్రంగా, స్థిరంగా ఖండిస్తూ వస్తోంది. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో ఏ మూడో దేశం పాత్ర లేదని పలుమార్లు స్పష్టం చేసింది. 2025 ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకుల మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఆ తర్వాత ఢిల్లీ, ఇస్లామాబాద్ మధ్య నేరుగా జరిగిన చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ అమలైందని భారత్ చెబుతోంది.

కాగా, ఈ విషయంలో తనకు నోబెల్ శాంతి బహుమతి రావాల్సి ఉండేదని, కానీ నార్వే నియంత్రణలో ఉండే కమిటీ తనకు అన్యాయం చేసిందని ట్రంప్ మరోసారి తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. గతంలో కూడా పలుమార్లు ఆయన ఇదే తరహా వాదనలు చేయడం గమనార్హం.

## చిరంజీవి దావోస్ కి ఎందుకు వెళ్లారు

స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రతి ఏటా జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, దిగ్గజ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొంటుంటారు. ఆ క్రమంలోనే ఈ ఏడాది దావోస్ కు ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఎంపీ టీజీ భరత్, పలువురు అధికారులౌతెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఇందులో పెద్ద విశేషం ఏముంది అనుకోకండిొరేవంత్ పక్కన టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ఉండడమే విశేషం.

అవును, దావోస్ లో డబ్ల్యూఈఎఫ్ సదస్సులో చిరు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జాయిన్ ది రైజ్



కార్యక్రమంలో తెలంగాణ విజన్ ప్రజెంటేషన్ ను చిరు ఆసక్తిగా తిలకించారు.

ఆ తర్వాత రేవంత్, మంత్రులతో కలిసి విందు భోజనం కూడా చేశారు. అయితే, దావోస్ టూర్ కు ఏమాత్రం సంబంధం లేని చిరంజీవి అక్కడకు ఎందుకు వెళ్లారు అన్న విషయంపై మాత్రం క్లారిటీ లేదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

డిసెంబర్ 2025లో జరిగిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగతి తెలిసిందే. దీంతో, చిరు తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెడతారా అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

# అమెరికా ఆధిపత్యం ముగిసింది..
## దావోస్ లో కెనడా ప్రధాని సంచలన వ్యాఖ్యలు

» నిబంధనల ఆధారిత ప్రపంచ వ్యవస్థ ముగిసిపోయిందన్న మార్క్ కార్నీ
» పెద్ద దేశాలు వాణిజ్యాన్ని ఆయుధంగా వాడుకుంటున్నాయని ఆరోపణ
» చిన్న దేశాలు కొత్త కూటములు కట్టాలని, లేదంటే నష్టపోతాయని హెచ్చరిక
» పాత వ్యవస్థ మళ్లీ రాదని, గతాన్ని తలుచుకోవడం వ్యూహం కాదని స్పష్టీకరణ



ప్రపంచ ఆర్థిక వేదిక వేదికగా కెనడా నూతన ప్రధాని మార్క్ కార్నీ సంచలన ప్రసంగం చేశారు. దశాబ్దాలుగా అమెరికా నేతృత్వంలో కొనసాగుతున్న అంతర్జాతీయ వ్యవస్థ ఇక అంతమైందని ఆయన ప్రకటించారు. అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో సామాన్య దేశాలు 'బలిపశువులు' కాకుండా తమను తాము రక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన హెచ్చరించారు.
"మనం ఇన్నాళ్లూ అంతర్జాతీయ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నామని చెప్పుకున్నాం.. కానీ అది పాక్షికంగా ఒక అబద్ధం" అని కార్నీ పేర్కొన్నారు. శక్తివంతులు తమకు నచ్చినప్పుడు నిబంధనల నుంచి మినహాయింపు పొందడం, బలహీనులపై వాటిని రుద్దడం వంటి 'అసమానతల'పై ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. ఇన్నాళ్లూ అమెరికా ఆధిపత్యం వల్ల కలిగిన ప్రయోజనాలు ఇప్పుడు కనుమరుగయ్యాయని, పాత వ్యవస్థ మళ్ళీ తిరిగి రాదని స్పష్టం చేశారు.
ప్రస్తుత ప్రపంచంలో 'ఆర్థిక అనుసంధానం' అనేది అభివృద్ధికి మార్గం కాకుండా, ఒకరిని ఒకరు లొంగదీసుకునే 'ఆయుధం'గా మారిందని కార్నీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సుంకాలు, సరఫరా గొలుసులను అడ్డుపెట్టుకుని పెద్ద దేశాలు చిన్న దేశాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నాయని దుయ్యబట్టారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్లాండ్ అంశంలో ఇతర దేశాలపై టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించిన నేపథ్యంలో కార్నీ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి.
మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కెనడా తన వ్యూహాలను మార్చుకుంటోందని కార్నీ వెల్లడించారు. ఇటీవల చైనాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం, యూరోపియన్ యూనియన్, భారత్ వంటి దేశాలతో పెంచుకుంటున్న బంధం ఇందులో భాగమేనని తెలిపారు. "మనం చర్చల బల్ల దగ్గర లేకపోతే, మనం ఇతరులకు భోజనంగా (వనరులుగా) మారిపోయే ప్రమాదం ఉంది" అంటూ మధ్యేమార్గ దేశాలను ఐక్యం కావాలని కోరారు.

# "సీఎం బావమరిది బాగోతం బయటపడుతుందనే కుట్ర"



ఫోన్ ట్యాపింగ్ కేసులో brs ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్రావు సిట్ విచారణ ముగిసింది. సిట్ విచారణ అనంతరం హరీశ్రావు తెలంగాణ భవన్కు చేరుకుని మీడియాతో మాట్లాడారు. బొగ్గు కుంభకోణం కేసులో రేవంత్ రెడ్డి బావమరిది బాగోతం బయటపడుతుందని.. దీని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు విచారణ పేరుతో హడావిడి చేశారని ఆయన విమర్శించారు.

## హరీష్ ఫోన్ ట్యాప్.. brs లో సంచలనం...



విచారణ సందర్భంగా హరీష్ రావుకు పోలీసులు వెల్లడించిన విషయాలు సంచలనంగా మారాయి. మీరు అధికారంలో ఉండగా మీఫోన్ కూడా ట్యాప్ అయింది తెలుసా అని పోలీసులు ప్రశ్నించారు. నేను నమ్మనని హరీష్ చెప్పినా, ఈ విషయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో, బీఆరచవతీతీచస్ లోనూ సంచలనంగా మారింది. తీవ్ర చర్చకూ దారితీసింది. ఏకంగా హరీష్ ఫోన్ కూడా ట్యాప్ చేసేంతగా విషయం ఎందుకు వెళ్లిందన్న చర్చ జరుగుతోంది. పార్టీలో, ప్రభుత్వంలోనూ కీలకంగా ఉన్న హరీష్ ను కూడా వదిలిపెట్టలేదా, ఆయనపై అనుమానాలు ఉన్నాయా అనే చర్చ జరుగుతోంది.

# మెట్రోపై కిషన్ రెడ్డి, రేవంత్ టగ్ ఆఫ్ వార్



హైదరాబాద్ మెట్రో రెండో దశ ముందుకు కదలడం లేదు. గ్రేటర్ ఎన్నికలు వచ్చేస్తున్నాయి. దీంతో దీనికి కారణం మీరంటే మీరు అని నిందించుకునే రాజకీయాలను బీజేపీ, కాంగ్రెస్ ప్రారంభించాయి. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో మెట్రో రెండో దశకు కేంద్రం అనుమతులు ఇస్తోంది. కానీ హైదరాబాద్ విషయంలో మాత్రం పట్టించుకోవడం లేదు. దీన్ని రేవంత్ రెడ్డి హైలెట్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం చేసిన తల తిక్క పని వల్లనే సాధ్యం కావడం లేదని .. కేంద్రం రెడీగా ఉందని కిషన్ రెడ్డి సందేశం పంపాలనుకుంటున్నారు. కానీ రేవంత్ ఊరుకోరుగా.. ఆయన రాజకీయం ఆయన చేస్తున్నారు.

### లేఖల యుద్ధం

జనవరి 15న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి .. సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రెండోదశకు కేంద్రం రెడీగా ఉందని.. కమిటీ వేసిందని అందులో రాష్ట్ర ప్రభుత్వం తరపు నియమించాల్సిన ఇద్దరు అధికారుల పేర్లను పంపలేదని, అందుకే ప్రాజెక్టు నిలిచిపోయిందని ఆరోపించారు. అదే సమయంలో ఎల అండ్ టీతో ఒప్పందాన్ని పూర్తి చేయాలన్నారు. అది పూర్తయిన తర్వాతనే తదుపరి చర్యలు తీసక్నుంటామన్నారు. దీనికి కౌంటర్ ఇస్తూ జనవరి 18న సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. అధికారుల పేర్లను తాము డిసెంబర్లోనే పంపించామని, ప్రస్తుతం ఫైల్ కేంద్రం వద్దే ఉందని ఆయన స్పష్టం చేశారు. జనవరి 17న కేంద్రం అడిగిన అదనపు వివరణలను కూడా పంపినట్లు రేవంత్ రెడ్డి సమాధాన లేఖ రాశారు.

### ఆగిపోయిన నెపం ఒకరిపై ఒకరు తోసేసుకోవడానికే !

రెండో దశ విస్తరణ ప్రారంభం కాకుండానే ఆగిపోవడానికి కారణం మీరంటే మీరని నిందించడానికే ఇవన్నీ. గత ఏడాది అక్టోబర్లో ఎల్ అండ్ టీ నుంచి మెట్రో ఫేజ్-1ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. అది పూర్తి చేయాలంటే ప్రభుత్వం చాలా నిధులను కేటాయించాల్సి ఉంది. ఆ వెసులుబాటు లేదు. రెండో దశ కోసం ఓ కమిటీని కేంద్రం నియమించింది. ఇది సంయుక్త కమిటీ సంయుక్త కమిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 12నే ఇద్దరు అధికారుల పేర్లను ప్రతిపాదించింది. అయితే, డిసెంబర్ 29న కేంద్రం పంపిన కొర్రీలతో అసలు సమస్య మొదలైంది. అంతర్గత కమిటీ వివరాలపై కేంద్రం మరిన్ని వివరణలు కోరింది. ఈ ప్రక్రియ వల్ల మెట్రో రెండో దశ ఆమోదం ఇంకా లభించలేదు.

### ఎన్నికల కోసం నిందలేసుకునేందుకే !

ప్రస్తుతం ఈ వ్యవహారం మొత్తం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకునే స్థాయికి చేరింది. రాష్ట్రం పంపిన పేర్లలో స్పష్టత లేదని కేంద్రం వాదిస్తుంటే, కావాలనే జాప్యం చేస్తున్నారని రాష్ట్రం ఆరోపిస్తోంది. ఈ రాజకీయ , పరిపాలనాపరమైన చిక్కుల వల్ల మెట్రో రెండో దశ విస్తరణ పనులు పట్టాలెక్కడంలో మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం కనిపిస్తోంది. లక్షలాది మంది నగర వాసులకు రవాణా సౌకర్యం కల్పించే ఈ మెగా ప్రాజెక్టు, కేవలం ప్రొసీజరల్ కారణాలతో నిలిచిపోయింది. తప్పు ఎవరిది అన్నది పక్కన పెడితే.. రెండు వర్గాలు చేతులు దులుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. పక్క వారి మీద తోసేయడానికి రాజకీయాలు ప్రారంభించాయి. కానీ అసలు మెట్రో రెండోదశను పట్టాలెక్కించడంపై అంత దృష్టి పెట్టడం లేదు.

# దావోస్లో సీఎం రేవంత్, చిరంజీవి



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో తెలంగాణ విజను ప్రదర్శించగా.. ఆ కార్యక్రమంలో సీఎం రేవంత్, చిరంజీవి, మంత్రులు పక్కపక్కనే కూర్చున్నారు. ఆప్యాయంగా మాట్లాడుకుని కలిసి విందులో పాల్గొన్నారు. అయితే గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు పాల్గొనే ఈ ప్రోగ్రాంకు మెగాస్టార్ ఎందుకు వెళ్లారనే దానిపై క్లారిటీ రాలేదు.

# తెలంగాణలో రాబోయే మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ ఎన్నికల ఇన్ ఛార్జ్ లను నియమించింది.

బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్ గారి ఆదేశాల మేరకు, ఈ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించేందుకు ఈ కింది వారిని నియమిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ అరుణ్ సింగ్ గారు ఉత్తర్వులు జారీ చేశారు.
- ఎన్నికల ఇన్?ఛార్జ్:
శ్రీ ఆశిష్ షెలార్ గారు (మహారాష్ట్ర మంత్రి)
- ఎన్నికల కో-ఇన్?ఛార్జ్?లు:
1. శ్రీ అశోక్ పర్నామి గారు (రాజస్థాన్ రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షులు)
2. శ్రీమతి రేఖ శర్మ గారు (రాజ్యసభ ఎంపీ)



# దావోస్లో మినీ ఇండియా -- రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ



స్విట్జర్లాండ్లోని దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు ఈసారి సరికొత్త రికార్డులకు వేదికైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్ నుంచి ఏకంగా పది రాష్ట్రాలు తమ ప్రత్యేక పెవిలియన్లను ఏర్పాటు చేసి, ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలను ఆకర్షిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల ముఖ్యమంత్రులు , కీలక మంత్రులు ఈ అంతర్జాతీయ వేదికపై తమ రాష్ట్రాల బలాబలాలను, వనరులను వివరిస్తున్నారు.

### రాష్ట్రాల ప్లస్ పాయింట్లతో మార్కెటింగ్

సాధారణంగా పెట్టుబడులు పెట్టాలనే ఆలోచనతో ఉన్న వారితోనే కాకుండా, అసలు భారత్ వైపు చూడని అంతర్జాతీయ సంస్థలకు కూడా రాష్ట్రాల ప్రతినిధులు ప్రజెంటేషన్లు ఇస్తున్నారు. మీ వ్యాపార విస్తరణకు మా రాష్ట్రం ఎలా వ్యూహాత్మక ప్రయోజనం చేకూరుస్తుంది అనే అంశంపై ప్రతినిధులు చేస్తున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు పారిశ్రామిక వేత్తలను ఆలోచింపజేస్తున్నాయి. సెమినార్లు, రౌండ్ టేబుల్ సమావేశాల్లో ప్రతి రాష్ట్రం తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ ప్రపంచ దిగ్గజాలతో ముఖాముఖి చర్చిస్తున్నాయి.

### రాష్ట్రాల మధ్య పోటీ -- దేశానికి మేలు

ఈ సదస్సులో కనిపిస్తున్న ప్రధాన మార్పు ఏమిటంటే.. రాష్ట్రాల మధ్య నెలకొన్న ఆరోగ్యకరమైన పోటీ . ఒక రాష్ట్రం కంటే మరో రాష్ట్రం మెరుగైన రాయితీలు, మౌలిక సదుపాయాలు, పారదర్శకమైన పాలసీలను ఆఫర్ చేస్తున్నాయి. ఈ పోటీ వల్ల అంతిమంగా లబ్ధి పొందేది భారత దేశమే. ఏ రాష్ట్రానికి పెట్టుబడి వచ్చినా, అది దేశ జీడీపీకి, ఉద్యోగ కల్పనకు దోహదపడుతుంది. ఈ క్రమంలో ఏర్పడిన ఇన్వెస్ట్మెంట్ ఎకోసిస్టమ్ వల్ల భారత్ ఒక గ్లోబల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్?గా మారే అవాశం ఉంది.

### దావోస్లో ఇండియా పవర్

భారత రాష్ట్రాల ప్రతినిధులు కేవలం తమ రాష్ట్రాలకే పరిమితం కాకుండా, ఒక టీమ్ ఇండియాగా కూడా అక్కడ ముద్ర వేస్తున్నారు. పది పెవిలియన్లు పక్కపక్కనే ఉండటం వల్ల విదేశీ పెట్టుబడిదారులకు భారత్లో ఉన్న వైవిధ్యం, అవకాశాల వెల్లువ ఒకే చోట కనిపిస్తోంది. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, సెమీకండక్టర్లు, లాజిస్టిక్స్ రంగాల్లో మన రాష్ట్రాలు చూపుతున్న తెగింపును చూసి ప్రపంచం విస్తుపోతోంది. దావోస్ గడ్డపై తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర భారతీయ రాష్ట్రాలు చేస్తున్న ఈ పోరాటం, రాబోయే ఐదేళ్లలో దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

# టీం 11 -- వైసీపీ బృందానికి లోకేష్ కొత్త పేరు !



వైసీపీకి ఉన్న పదకొండు మంది ఎమ్మెల్యేలను హైలెట్ చేస్తూ నారా లోకేష్ .. వారికి టీం 11 అని పేరు పెట్టారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లి చంద్రబాబు, లోకేష్తో పాటు కేంద్ర మంత్రుల బృందం .. ఇరవై దేశాలనుంచి వచ్చిన తెలుగు డయాస్పోరాను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో వైసీపీపై నారా లోకేష్ సెటైరిక్ విమర్శలు చేశారు.
రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న టీం-11 తీరును ఖండించారు. ఇన్వెస్టర్లు ఏపీకి రావద్దంటూ ఈ-మెయిల్స్ పంపే స్థాయికి వారు దిగజారారని.. టీం-11 ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా అని లోకేష్ సెటైర్ వేశారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల క్రెడిట్ ను చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్న టీం 11 తీరుపైనా మండిపడ్డారు. కేవలం బాబాయ్ హత్య, తల్లి-చెల్లిని గెంటేయడం వంటి నెగటివ్ క్రెడిట్లే వారి ఖాతాలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. మరోవైపు, తమ కేబినెట్ లో యువ మంత్రులంతా మిస్సైల్స్ లాంటి వారని, తమకు చంద్రబాబు నాయుడు జీపీఎస్ లాగా దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు.
ప్రవాస తెలుగు వారంతా రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు కావాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే .. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి సాధించామన్నారు. రూ. 23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా సుమారు 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ప్రసంగించారు. తెలుగు ప్రజలు అడిగిన పలు ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చారు. ఈ సమావేశం పూర్తిగా పార్టీ పరంగా జరిగింది. దీంతో ఇరవై దేశాల నుంచి తెలుగు దేశం పార్టీ అభిమానులు తరలి వచ్చారు.

# అమెరికా ఆధిపత్యం ముగిసింది.. దావోస్లో కెనడా ప్రధాని సంచలన వ్యాఖ్యలు

- నిబంధనల ఆధారిత ప్రపంచ వ్యవస్థ ముగిసిపోయిందన్న మార్క్ కార్నీ
- పెద్ద దేశాలు వాణిజ్యాన్ని ఆయుధంగా వాడుకుంటున్నాయని ఆరోపణ
- చిన్న దేశాలు కొత్త కూటములు కట్టాలని, లేదంటే నష్టపోతాయని హెచ్చరిక
- పాత వ్యవస్థ మళ్లీ రాదని, గతాన్ని తలుచుకోవడం వ్యూహం కాదని స్పష్టీకరణ



ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) వేదికగా కెనడా నూతన ప్రధాని మార్క్ కార్నీ సంచలన ప్రసంగం చేశారు. దశాబ్దాలుగా అమెరికా నేతృత్వంలో కొనసాగుతున్న అంతర్జాతీయ వ్యవస్థ ఇక అంతమైందని ఆయన ప్రకటించారు. అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో సామాన్య దేశాలు 'బలిపశువులు' కాకుండా తమను తాము రక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన హెచ్చరించారు.
"మనం ఇన్నాళ్లూ అంతర్జాతీయ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నామని చెప్పుకున్నాం.. కానీ అది పాక్షికంగా ఒక అబద్ధం" అని కార్నీ పేర్కొన్నారు. శక్తివంతులు తమకు నచ్చినప్పుడు నిబంధనల నుంచి మినహాయింపు పొందడం, బలహీనులపై వాటిని రుద్దడం వంటి 'అసమానతల'పై ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. ఇన్నాళ్లూ అమెరికా ఆధిపత్యం వల్ల కలిగిన ప్రయోజనాలు ఇప్పుడు కనుమరుగయ్యాయని, పాత వ్యవస్థ మళ్ళీ తిరిగి రాదని స్పష్టం చేశారు.
ప్రస్తుత ప్రపంచంలో 'ఆర్థిక అనుసంధానం' అనేది అభివృద్ధికి మార్గం కాకుండా, ఒకరిని ఒకరు లొంగదీసుకునే 'ఆయుధం'గా మారిందని కార్నీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సుంకాలు, సరఫరా గొలుసులను అడ్డుపెట్టుకుని పెద్ద దేశాలు చిన్న దేశాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నాయని దుయ్యబట్టారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్లాండ్ అంశంలో ఇతర దేశాలపై టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించిన నేపథ్యంలో కార్నీ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి.
మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కెనడా తన వ్యూహాలను మార్చుకుంటోందని కార్నీ వెల్లడించారు. ఇటీవల చైనాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం, యూరోపియన్ యూనియన్, భారత్ వంటి దేశాలతో పెంచుకుంటున్న బంధం ఇందులో భాగమేనని తెలిపారు. "మనం చర్చల బల్ల దగ్గర లేకపోతే, మనం ఇతరులకు భోజనంగా (వనరులుగా) మారిపోయే ప్రమాదం ఉంది" అంటూ మధ్యేమార్గ దేశాలను ఐక్యం కావాలని కోరారు.

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని బుధవారం సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయితో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేదాశీర్వచనంతో ఆశీర్వదించగా,ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు వేములవాడకు అధిక సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారో ఆలయ ఈవోను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డీఈ మధు రఘునందన్, ఏఈవోలు జి. శ్రావణ్ కుమార్, జి.అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# కమ్మేస్తున్న ట్యాపింగ్ కేసు -- Brs డైవర్షన్ గేమ్ !

ఫోన్ ట్యాపింగ్ కేసు బీఆరచవతీతీచస్‌కు వణుకు పుట్టిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. తాడూబొంగరం లేని బొగ్గు స్కాం పేరుతో ఆరోపణలు చేసి..అందుకే డైవర్షన్ కోసమే విచారణకు పిలుస్తున్నారని గగ్గోలు పెడుతున్నారు. కానీ బీఆరచవతీతీచస్ పెద్దల్లో అంతర్గతంగా ఓ భయం ప్రారంభమయిందని హరీష్ రావు ప్రెస్మీట్ చూసిన ఎవరికైనా అర్థమవుతుంది. ఏడున్నర గంటల పాటు జరిగిన విచారణలో హరీష్ రావు ఏం చెప్పారో కానీ.. అప్పటి పోలీసు ఉన్నతాధికారుల్ని ప్రశ్నించాలని డిమాండ్ చేయడం అంటే.. తాము ఇరుక్కుపోతామని వారు నిజాలు చెప్పరని అనుకుంటున్నారని లెక్క. కానీ జరుగుతోంది వేరు.



### సజ్జనార్ పక్కా ప్లానర్

ట్యాపింగ్ కేసులో పెద్దలున్నందున మామూలు అధికారులు విచారణ చేయలేరని ప్రభుత్వం సజ్జనార్ నేతృత్వంలో సిట్ ను నియమించింది. పెద్దల జాతకాలు బయటపెట్టే బాధ్యతను ప్రభుత్వం అప్పగించడంతో సజ్జనార్ కేసును సీరియస్ గానే తీసుకున్నారని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. విచారణలో తనదైన ముద్ర వేసే సజ్జనార్, ఇప్పటికే కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. హరీష్ రావు వంటి అగ్రనేతను ఏడున్నర గంటల పాటు విచారించడం, ఆ తర్వాత హరీష్ రావు గొంతులో కనిపించిన తడబాటు.. కేసు తీవ్రతను స్పష్టం చేస్తోంది. కేవలం అధికారులపైనే కాకుండా, వారికి ఆదేశాలు ఇచ్చిన రాజకీయ శక్తులపై సజ్జనార్ గురిపెట్టడం ఇప్పుడు సంచలనంగా మారింది.

### పోలీస్ బాస్?ల వ్యూహం

ప్రస్తుత పోలీస్ ఉన్నతాధికారుల వ్యవహారం కూడా బీఆరచవతీతీచస్‌కు ఇబ్బందికరంగా మారింది. గతంలో ఓటుకు నోటు కేసు సమయంలో ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి, నాటి డీజీపీ మహేందర్ రెడ్డిలకు గత ప్రభుత్వ పెద్దలతో సంబంధాలు అంత సాఫీగా లేవనేది బహిరంగ రహస్యం. మహేందర్ రెడ్డి సమాచారంతో ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో దొరికిన సాంకేతిక ఆధారాలను, నాటి పరిస్థితులతో జోడించి విచారణను వేగవంతం చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా డేటా డిలీట్ చేసినా, విదేశాల నుంచి తెప్పించిన హార్డ్ డిస్క్?ల గుట్టు రట్టు చేయడంలో వీరు సజ్జనార్‌కు కీలక సమాచారం ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది.

### కవిత ఆరోపణలు కూడా కీలకమే !

ఈ కేసులో మరో ట్విస్ట్ ఏంటంటే.. బీఆరచవతీతీచస్ కుటుంబ సభ్యురాలు కవిత స్వయంగా ట్యాపింగ్?పై ఆరోపణలు చేయడం. తనపై కూడా నిఘా ఉంచారనే కోణంలో ఆమె చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు ఆయుధంగా మారాయి. కల్వకుంట్ల కుటుంబంలోనే ఒకరిపై ఒకరు అనుమానం వ్యక్తం చేసే పరిస్థితి రావడంతో, ట్యాపింగ్ జరిగిందనే వాదనకు మరింత బలం చేకూరుతోంది. ఇది విచారణాధికారులకు రాజకీయంగా కాకుండా, నైతికంగా కూడా కలిసొచ్చే అంశం. అందుకే ఆమెకు కూడా నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు.

### ఆధారాలు సేకరిస్తే సంచలనాత్మక కేసు

ప్రస్తుతం సిట్ సేకరించిన సాంకేతిక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు బీఆరచవతీతీచస్ అగ్రనేతలకు సమస్యగా మారుతున్నాయి. నిఘా పరికరాల కొనుగోలు నుంచి, ప్రైవేట్ వ్యక్తుల సంభాషణల రికార్డింగ్ వరకు అన్నింటికీ సంబంధించిన చిట్టా సజ్జనార్ దగ్గర సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అందుకే, బయట ఎంత గంభీరంగా మాట్లాడినా, లోలోపల మాత్రం తమపై ఎప్పుడు చర్యలు ఉంటాయోనన్న భయం బీఆరచవతీతీచస్ శ్రేణుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ కేసులో మరిన్ని కీలక మలుపులు ఉండే అవకాశం ఉందని ఎక్కువ మంది నమ్ముతున్నారు. డైవర్షన్ పేరుతో ఎంత రాజకీయం చేసినా స్పీడ్ తగ్గే సూచనలు కనిపించడం లేదు.

# రైల్వే రిజర్వేషన్ లో కీలకమైన మార్పులు చోటు చేసుకున్నాయి .

**– రిజర్వేషన్ క్యాన్సిల్ చేసుకునే సమయంలో తిరిగి మనకు వచ్చే డబ్బులు చాలా స్వల్పం.**

**– అయితే ఇక నుంచి ఆ బాధ ఉండదు.**




రిజర్వేషన్ క్యాన్సిల్ చేసుకునే సమయంలో మళ్లీ ఎప్పుడు కావాలంటే అప్పటికి దాన్ని రిజర్వ్ చేసుకోవచ్చు. ఖాళీలను బట్టి ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు .

అది కాకుండా రిజర్వేషన్ చేసుకున్న రైలు కాకుండా వేరే రైలుకు కావాలన్నా ఆ రైలుకు కూడా ఈ రిజర్వేషన్ సౌకర్యాన్ని బదిలీ చేసుకోవచ్చు .

దీని వల్ల క్యాన్సిలేషన్ వల్ల కలిగే నష్టం తగ్గుతుంది. ఈ సౌకర్యం ఇప్పటివరకు రైల్వేలో లేదు. దేశంలో మొదటిసారిగా రైల్వే అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సౌకర్యాన్ని ప్రారంభించబోతున్నారు. ఈ సౌకర్యం ఎక్కడి నుంచి అయినా ఉపయోగించుకోవచ్చు .రిజర్వేషన్ చేసుకున్న చోటు నుంచే కాకుండా ఎక్కడ నుంచి అయినా ఈ సౌకర్యాన్ని వినియోగించుకునే అవకాశం ఉంది.

# ప్రేమ పేరుతో మోసం చేసిన ఎస్సైకు పదేళ్ల జైలు శిక్ష

**గుంటూరులో సంచలనం సృష్టించిన తీర్పు**



యువతిని ప్రేమ పేరుతో మోసం చేసిన కేసులో ఎస్సై రవితేజకు గుంటూరు జిల్లా నాలుగో అదనపు న్యాయస్థానం పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పు పోలీస్ శాఖతో పాటు సమాజంలోనూ చర్చనీయాంశంగా మారింది.

నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన సమయంలో రవితేజ యువతితో సన్నిహితంగా మెలిగి, వివాహం చేస్తానని నమ్మించి మోసం చేశాడని బాధితురాలు కోర్టును ఆశ్రయించింది. విచారణలో ఆరోపణలు రుజువుకావడంతో న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది.ప్రస్తుతం అమృతలూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రవితేజకు శిక్ష విధిస్తూ కోర్టు స్పష్టమైన తీర్పు వెల్లడించింది. అధికార హోదాలో ఉండి చట్టాన్ని అతిక్రమించిన వారికి ఎలాంటి మినహాయింపులు ఉండవని న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

ఈ తీర్పుతో బాధితురాలికి న్యాయం జరిగిందని న్యాయవాదులు పేర్కొన్నారు. అలాగే మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్న సందేశాన్ని ఈ కేసు ఇస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు

# నేడు తుంకుంట గ్రామంలో నగర సంకీర్తన

**జహీరాబాద్, భారతీయ వెలుగు జనవరి 21:**



అయోధ్య లోని శ్రీరామ మందిరం ప్రాణప్రతిష్ట జరిగి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం సాయంత్రం 7 గంటలకు జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు గ్రామ యువత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి మందిరం నుండి ఊరడమ్మ దేవాలయం వరకు సంకీర్తన చేస్తూ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా గ్రామంలోని హైందవ కుటుంబాలకు భగవద్గీత పుస్తకాలను అందజేస్తామని వివరించారు. ప్రతినిత్యం భగవద్గీత లోని తాత్పర్య సహితంగా ఒక శ్లోకం చిన్నారులకు అభ్యాసం చేయించాలని సంకల్పించినట్లు తెలిపారు. సంకీర్తన అనంతరం మహాప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. గ్రామంలో ప్రతి పౌర్ణమి రోజున ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగించనున్నట్లు గ్రామ హిందూ సంఘటన్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, ఓనం రెడ్డి, శివరాజ్, నర్సిములు, కిష్టన్న, అంజన్న, రాములు, నారాయణ లు వెల్లడించారు.

# జోగిపేట లో 108 వాహన సేవల రికార్డుల ఆకస్మిక తనిఖీ

**భారతీయ వెలుగు , అందోలు(జనవరి 21)**

సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని 108 వాహనంలోని వైద్య పరికరాల లభ్యత మందుల నిల్వల వివరాలు మరియు రికార్డులను బుధవారం క్షుణ్ణంగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ బోయిని సంపత్ ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందిన వెంటనే సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకోవాలని ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించి విలువైన ప్రాణాలను కాపాడేలా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. సేవల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు .జిల్లా ప్రజలు అత్యవసర పరిస్థితిలో 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలని , ఈ తనిఖీ ద్వారా సేవలు పనితీరును మరింత పటిష్టం చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా 108 కోఆర్డినేటర్ శాలి హుస్సేన్, జోగిపేట 108 సిబ్బంది ఈఎంటి సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్లో నేతల రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు...

**» కార్పొరేటర్ కాల పరిమితి ముగియ నుండడంతో...**

**» వార్డుల పునర్విభజన జరగడ మే ....**

**» అప్పుడే కాలనీలలో నేతల ప్రచారం... మొదలు..**

**» ఇకడ బీసీ.. ఇది ఎస్సీ.. ఆ పక్కది ఓసీ.. లెక్కలేసుకుంటున్న నేతలు**

**» ఎ రిజర్వేషన్లు వచ్చిన పోటీ చేసేది పక్క.. అంటున్న నేతలు**

**» డివిజన్ల రిజర్వేషన్లపై ఊహాగానాలు....**

**» జీహెచ్ఎంసీ పాలకవర్గం పదవీ కాలం ముగిసేది...దగ్గర పడింది..**

**» మరో రెండు వారాలు మాత్రమే**

**» సర్కిల్‌లోనీ మొదలైన ఎన్నికల హడావిడి....**








**భారతీయ వెలుగు ప్రతినిధి**

**హైదరాబాద్**

మహానగరంలో వార్డుల పునర్విభజన జరగడంతో 150 నుండి 300 కు పెరగడంతో ద్వితీయ శ్రేణి నేతలలో ఉత్సవం నెలకొంది తాను ఫలానా డివిజన్లో పోటీ చేయబోతున్నాను అంటూ అప్పుడే ప్రచారాలను సైతం మొదలుపెట్టారు... మరి కొంతమంది ఆయా నాయకుల అగ్ర నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు... అన్న ఈసారి తమకు కార్పొరేటర్ టికెట్టు వచ్చే విధంగా చూడాలని మొరపెట్టుకుంటున్నారు... మరి కొంతమంది కాలనీలలోని పెద్ద మనుషులను సంక్షేమ సంఘాల ప్రతినిధులను సైతం కలిసి సపోర్టు చేసి విధంగా వారి వైపు తిప్పుకునే ప్రయత్నాలను మొదలుపెట్టారు....

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో.. డివిజన్ల రిజర్వేషన్లపై పలు ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీల నేతలు కాలనీల్లో పర్యటిస్తున్నారు. ఫలానా ది బీసీ.. ఇది ఎస్సీ.. ఆ పక్కది ఓసీ..నేతలు లెక్కలేసుకుంటున్నరు...!! కాలనీల్లో పర్యటిస్తున్న ప్రధాన పార్టీల నాయకులు

హైదరాబాద్: జీహెచ్ఎంసీ పాలకవర్గం పదవీ కాలం ముగిసే సమయం దగ్గర పడుతుండడంతో.. అందులో విలీనమైన శివారు కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల హడావిడి మొదలయ్యింది. ప్రధానంగా రింగ్ రోడ్డు చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీలు. పలు నియోజకవర్గలలోని కార్పొరేషన్లను, ఇటీవల గ్రేటర్‌లో విలీనం చేసిన సంగతి విదితమే. మొదట్లో రెండు కార్పొరేషన్లను రెండు వేర్వేరు సర్కిళ్లుగా ఏర్పాటు చేసి పాలన నడిపించిన అధికారులు.. ఆ తర్వాత జోన్లు, సర్కిళ్ల పునర్విభజనలో భాగంగా పలు సర్కిళ్లను కలిపి పలానా పేరుతో సర్కిల్‌ను ఏర్పాటు చేశారు. ఇక డివిజన్ల పునర్విభజనలో భాగంగా సర్కిల్‌లో ఐదు ఆరు డివిజన్లు, సర్కిల్ పరిధిలో డివిజన్లు ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం అవన్నీ కలిసి సర్కిల్ కిందకు వచ్చాయి. దాంతో పరిధిలో మొత్తం

### రిజర్వేషన్లపై లెక్కలు వేసుకుంటూ....

సర్కిల్‌లోని ఆయా డివిజన్లలో గత ఎన్నికల నాటి జనాభా, ఓటర్ల వివరాల ఆధారంగా ఫలానా డివిజన్ ఫలానా వర్గానికి కేటాయిస్తారని ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. మరోపక్క వారం రోజుల క్రితం వాట్సాప్ గ్రూప్?లలో 'ఇవిగో డివిజన్ల రిజర్వేషన్ల వివరాలు' అంటూ కొన్ని మధ్యమాలలో వైరల్ అయ్యాయి. తాము వేసుకున్న లెక్కలకు, వైరల్ అయినా వాటికి దగ్గరి పోలికలు ఉండడంతో దాదాపుగా అవే ఫైనల్ అయ్యే అవకాశమున్నదనే ధీమాతో ప్రధాన పార్టీల ఆశావహులు రంగంలోకి దిగారు.

### డివిజన్లలో ఆశావహుల పర్యటనలు...

ఫలానా డివిజన్ తమకు అనుకూలంగా రిజర్వ్ అవుతుందని నమ్ముతున్న ఆశావహులు సదరు డివిజన్లలో పర్యటనలు మొదలుపెట్టారు. పాత శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆయా కార్పొరేషన్ల పరిధిలోని ప్రధాన పార్టీల నేతలు, మాజీ కార్పొరేటర్లు ఇంచుమించు ఎన్నికల ప్రచారంలా తమ పర్యటనలు కొనసాగిస్తుండడం గమనార్హం..!

ప్రాథమిక అంచనాను బట్టి డివిజన్లు ఫలానా డివిజన్ జనరల్ కేటగిరీకి, ఈ డివిజన్ బీసీ మహిళకు, ఇంకోడివిజన్లు బీసీ జనరల్‌కు, ఓసీ(జనరల్?) మహిళలకు రిజర్వ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది...

దాంతో సదరు కేటాయింపులను బట్టి ఆయా వర్గాలకు చెందిన ఆశావాహులు డివిజన్లలో పర్యటనలు ప్రారంభించారు. డివిజన్‌లో రెండు ప్రధాన పార్టీల నాయకులు, మరి కొంతమంది ఆశావాలు ప్రజలను కలుస్తూ ఎన్నికల్లో ఎవరు పోటీ చేసినా తమ పార్టీ అభ్యర్థికి ఓటేయాలని బహిరంగంగా విజ్ఞప్తి చేస్తుండడం విశేషం! ఓ పార్టీ నుంచి ఏకంగా ఇద్దరు నేతలు ఎవరికి వారుగా పర్యటనలు చేస్తూ, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిపై చర్యలు తీసుకునేలా చూస్తున్నారు. డివిజన్ బీసీ లకుగానీ, ఓసీ లకుగానీ రిజర్వ్ అయ్యే అవకాశమున్నదని, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంలో వాస్తవంలేదని జీహెచ్ఎంసీకి చెందిన సిట్టింగ్? కార్పొరేటర్ ఒకరు పేర్కొంటున్నట్టు తెలిసింది. ఎస్టీలకు రిజర్వ్ అయితే అభ్యర్థిని తానేనంటూ తన అనుచరులతో పేర్కొంటున్నట్టు సమాచారం. దాంతో డివిజన్ అంశం చర్చనీయాంశంగా మారింది.

### కొసమెరుపు

గ్రేటర్ పదవీ కాలం ముగియక ముందే నేతలు పర్యటనలు మొదలు పెట్టడం అలా ఉంచితే.. 300 డివిజన్లను ప్రామాణికంగా తీసుకుని ఒకే కార్పొరేషన్‌కు రిజర్వేషన్లు ప్రకటిస్తారా.. లేక మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వేర్వేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తారా అన్నది తెల్వాసి ఉంది.... ప్రస్తుత ఊహాగానాలన్నీ ఉత్తివేనని, కార్పొరేషన్ల విభజనపై తుది నిర్ణయం తర్వాతే రిజర్వేషన్లపై స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొంటుండడం ఇక్కడ కొసమెరుపు!

### అందరి దృష్టి మియాపూర్, మయూరి నగర్, మక్కా మాబు పేట్, ఆఫీజ్ పెట్, మదీనాగూడ , దీప్తి శ్రీనగర్ డివిజన్ పైనే...

సర్కిల్‌లోని డివిజన్‌పై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. మాజీ , మాజీ , కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్?, మాజీ చైర్మన్ లు తదితరులు ఉండడంతో రిజర్వేషన్ ఎవరికి అనుకూలంగా వస్తుందోననే ఆసక్తి నెలకొంది. జనరల్?గా రిజర్వ్ అవుతుందని మొదట్లో ప్రచారం జరగడంతో కొందరు ఓసీ సామాజికవర్గం ఆశావహులు ప్రజల్లోకి వెళ్లారు. అయితే, ఇటీవల అది కాస్తా బీసీ వర్గాలకు రిజర్వ్ అయినట్టు ప్రచారం జరుగుతుండడంతో స్థానికంగా అయోమయం నెలకొంది. ఏది వచ్చిన బరిలో నిలవాలని గతంలో గెలిచిన, ఓడిన నేతలు ఆశిస్తున్నారు. సర్కిల్ పరిధిలో జనరల్‌కు బీసీలకు కేటాయించిన డివిజన్లలో పోటీ తీవ్రంగా ఉండే సూచనలు అధికంగా కనిపిస్తున్నాయి.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మాజీ సీఎం ఫోటో తొలగించాలి

**» ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోనే ఏర్పాటు చేయాలి : యూత్ కాంగ్రెస్**

**» నిబంధనలకు విరుద్ధంగా మాజీ సీఎం ఫోటో ఏర్పాటు**

**» ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోని ఆర్డీవో**

**» యూత్ కాంగ్రెస్ నాయకుల్లో పెరుగుతున్న ఆగ్రహం**






**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 21**

హుజురాబాద్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నిబంధనలకు విరుద్ధంగా మాజీ ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు చేయడంపై యూత్ కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మాజీ సీఎం బొమ్మను వెంటనే తొలగించి, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను మాత్రమే ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షుడు రాసపల్లి సాగర్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల క్యాంప్ ఆఫీసుల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి ఫోటో మాత్రమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు జారీ చేసిందని గుర్తు చేశారు. అయినప్పటికీ హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మాజీ ముఖ్యమంత్రి ఫోటోను కొనసాగించడం పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని విమర్శించారు.

ఈ అంశంపై ఇప్పటికే పలుమార్లు స్థానిక ఆర్డీవోకు, అలాగే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే నిబంధనలకు విరుద్ధమైన పరిస్థితి కొనసాగుతోందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడంలో బాధ్యత కలిగిన అధికారులు మౌనంగా ఉండడం అనుమానాలకు తావిస్తున్నదని వ్యాఖ్యానించారు.

ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను భారీగా ముట్టడిస్తామని రాసపల్లి సాగర్ హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు స్వయంగా అక్కడికి వెళ్లి మాజీ సీఎం ఫోటోను తొలగించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఇది హెచ్చరిక కాదని, నిబంధనల అమలుకు ఇచ్చే చివరి అవకాశం మాత్రమేనని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నియమాలు అందరికీ సమానమని, అధికారంలో ఉన్న ప్రభుత్వానికి గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చే ప్రయత్నాలను యూత్ కాంగ్రెస్ సహించదని స్పష్టం చేశారు. అధికారులు వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలని నినాదాలు చేశారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం జనవరి 22, 2026

# మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులే శిక్షలు కవితా దేవి

**జహీరాబాద్ భారతీయ వెలుగు జనవరి 21**
మైనర్ పిల్లలు వాహనాలను నడిపితే తల్లిదండ్రులే శిక్ష అరువులు అవుతారని జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్ కవితా దేవి అన్నారు. బుధవారం నాడు జహీరాబాద్ పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్ లో మోటర్ వాహనాల చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా పోలీసు సూపర్డెంట్ పారితోష్ పంకజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి కవితా దేవి మాట్లాడుతూ ప్రజలు మోటారు వాహనాల చట్టం ని తూచా తప్పకుండా అనుసరించాలని దీని ద్వారా ప్రమాదాలు కూడా తగ్గుతాయి అన్నారు. వాహనం నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కూడా పెట్టుకోవాలని ఆమె సూచించారు. హెల్మెట్ ధరించిన వారికి ప్రమాదాలు జరిగితే మరణాలు సంభవించమని బ్రతికే అవకాశం ఉంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. వాహనాలు కొనుగోలు చేసే కొనుగోలుదారులు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని దీంతో పాటు డ్రైవర్ లైసెన్స్ కూడా తీసుకోవాలని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలు విధించవలసి వస్తుందని





గ్రహించి తప్పనిసరిగా లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు వాహనాన్ని నడిపేటప్పుడు మోటారు వాహనాల చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని దీంతో ప్రమాదాలు నివారించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ పంకజ్ పారితోషి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి మోటర్ వాహనాల చట్టం ఒకే విధంగా ఉంటుందని ఈ చట్టాన్ని అనుసరించి వాహనాన్ని నడిపినట్లయితే ప్రమాదాలకు గురికాకుండా ఉంటారన్నారు. ప్రమాదాలు జరిగితే వారి కుటుంబం ఇచ్చినమవుతుందని చిన్న చిన్న పిల్లలు ఉన్నవారు ఆ కుటుంబం అధోగతి పాలవుతుందని దీనిని దృష్టిలో పెట్టుకొని వాహనదారులు వాహనాలను క్రమ పద్ధతిలో మొహటారు వెహికల్ చట్టం ప్రకారం నడపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు తోపాటు జహీరాబాద్ తహసిల్దార్ దశరథ్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య డి.ఎస్.పి సైదా నాయక్ సిఐ లు శివలింగం జక్కుల హనుమంతు ఎస్ ఐలు వినయ్ కుమార్ కాశీనాథ్ రాజేందర్ రెడ్డి పటేల్ క్రాంతి కుమార్ నరేష్ దోమ సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ముున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు

**– టీ పీసీసీ ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్**

**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 21:**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ అన్నారు. బుధవారం బర్కత్ పుర లోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 138 మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రూ. 2,780 కోట్లు మంజూరు చేసి అభివృద్ధిలో



కొత్త చరిత్రను సృష్టించాడని అన్నారు. గత బిఆరచవతీతీచస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.
ప్రజా ప్రభుత్వం రాకముందు గత బిఆరచవతీతీచస్ ప్రభుత్వం పేద ప్రజలకు దొడ్డు బియ్యాన్ని ఇచ్చేదని, అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని అంతే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.
మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు సోదరులకు రెండు లక్షల రుణమాఫీ, రైతులకు పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా, తెలంగాణ వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, అందించామని అన్నారు. ప్రత్యేకించి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.

# వికారాబాద్ గీతా వాహిని ఆధ్వ ర్యంలో ద్వారక లో భగవద్గీత పారాయణం

**భారతీయ వెలుగు: వికారాబాద్, ప్రతినిధి, జనవరి:21,**
భగవద్గీత ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గీతా వాహిని సంస్థ ఆధ్వర్యంలో ద్వారక, బెడ్ ద్వారక లో సంపూర్ణ భగవద్గీత గీతా పారాయణం నిర్వహించారు. గతంలో సంపూర్ణ భగవద్గీత పారాయణం కురుక్షేత్రం, అయోధ్య, యాదగిరిగుట్ట, ముచ్చింతలో కూడా నిర్వహించారు. భగవద్గీత ప్రపంచంలోనే జీవిత సత్యాన్ని బోధించే గ్రంథం, భగవంతుడు స్వయంగా చెప్పినటువంటి ఈ ఉపదేశం వల్ల అందరి ప్రజల యొక్క సంక్షేమం, వ్యక్తిత్వ నిర్మాణం ఆధారపడి ఉందని గీతా వాహిని అధ్యక్షురాలు టి. శ్రీదేవి తెలిపారు. మన జీవితంలో వచ్చే అనేక సమస్యలకు పరిష్కారం చూపించే గ్రంథమని, ఈ గ్రంథాన్ని ఇటీవల మన దేశంలో పాఠ్యాంశం గా ప్రవేశ పెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రపంచంలోని ఎన్నో దేశాలలో ఈరోజు భగవద్గీత ను తమ భాషలలోకి అనువదించి



చదువుతున్నటువంటి విషయం మనందరికీ తెలిసిందేనని గుర్తు చేశారు. భగవద్గీతను రాబోయే రోజులలో భావి తరాలకు అందించే విధంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇందులో భాగంగానే శ్రీకృష్ణునికి సంబంధించిన స్థలాలలో ఈ సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజులలో శ్రీకృష్ణ



జన్మస్థానమైన మధుర, పూరి జగన్నాథ్ ఆలయాలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గీతా వాహిని కమిటీ ఉపాధ్యక్షురాలు, లావణ్య, కోశాధికారి వి.వరలక్ష్మి, విజయ, మాధురి, సునీత, స్వరూప, ఝాన్సీ రాణి, నీరజ, కరుణ, స్వాతి, లక్ష్మి, సంజీవరాణి, సరిత, సరళ, జాగృతి, టి.సదానంద రెడ్డి, సిద్ధార్థ కాలేజ్ డైరెక్టర్ జయదేవ్, అమరేందర్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత.. ఈ పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు!

రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు రంగం సిద్ధమవుతోంది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. మొదట క్యాబినెట్‌లో ఆమోదం తెలిపి.. అనంతరం పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న విషయం తెలిసిందే. 2024 జూన్ 2తో గడువు ముగియడంతో ఏపీకి రాజధానిని తప్పక ప్రకటించాల్సిన పరిస్థితి నెలకొంది. తమ రాజధానిగా అమరావతిని ప్రకటించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపించింది. రాజధాని



ఎంపిక ప్రక్రియ, అమరావతి ప్రాంతంలో చేపట్టిన రాజధాని నిర్మాణ కార్యక్రమాలు, ఇతర చర్యలపై కేంద్రానికి నోట్ ఇచ్చింది. దీంతో ఏ తేదీ నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ సూచించింది. 2024 జూన్ 2 నుంచే వర్తింపజేయాలని రాష్ట్రం విజ్ఞప్తి చేసింది.
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదికను పరిశీలించిన కేంద్ర హోంశాఖ.. నోడల్ ఏజెన్సీగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటించేందుకు చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇప్పటికే పలు శాఖలు తమ అభిప్రాయాలు చెప్పగా.. పట్టణాభివృద్ధి, న్యాయ, వ్యవసాయశాఖల అభిప్రాయాలు త్వరగా పంపాలని సూచించింది. మంత్రిత్వ శాఖలతోపాటు నీతి ఆయోగ్? అభిప్రాయాన్ని కూడా తీసుకోనుంది. ఈ ప్రక్రియను పూర్తి చేసి పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు కేంద్ర హోంశాఖ నోట్ తయారు చేయడంలో నిమగ్నమైనట్లు సమాచారం.

# దావోస్ పర్యటన.. జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్‌తో నారా లోకేశ్ భేటీ

దావోస్ పర్యటనలో భాగంగా ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ప్లాట్‌ఫామ్ ఇంజినీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథం, డేటా అనలిటిక్స్, ఫిన్‌టెక్ ఆర్‌డీపై దృష్టి సారిస్తూ.. విశాఖపట్నంలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పాలని నిఖిల్‌ను కోరారు.
ఫిన్‌టెక్ స్టార్టప్?లను ప్రోత్సహించడం, రాష్ట్ర ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకో సిస్టమ్‌ను బలోపేతం చేయడానికి లీడ్ మెంటర్?గా రతన్ టాటా ఇన్నోవేషన్



హబ్‌తో భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో మొట్టమొదటిగా మల్టిపుల్ డెలివరీ ఛానెళ్ల ద్వారా పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఫైనాన్షియల్ లిటరసీ కార్యక్రమాన్ని రూపొందించి, అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో సహకరించాలన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని నిఖిల్ కామత్ తెలిపారు.

# వ్యవసాయ పనిముట్లు రాయితీ పై పొందండి



**– జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**

**భారతీయ వెలుగు:వికారాబాద్, ప్రతినిధి, జనవరి: 21,**
ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న 43 మంది రైతులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా రొటావేటర్, కల్టివేటర్, తైవాన్ ప్రేయర్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందని, రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు వ్యవసాయానికి వాడుకునే పరికరాల కొనుగోలుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలతో పాటు పిచికారి యంత్రాలను కూడా అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన రైతులు వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా చిన్న సన్నకారు రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, జిల్లా ఉద్యానవన అధికారి సత్తార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, అంజయ్య, విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మహిళల టోర్నమెంట్ జట్టుకు ఎంపిక పోటీలు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ మహిళల టోర్నమెంట్, ఎంపిక మంగళవారం అనపర్తి జిబిఆర్ డిగ్రీ,పిజి కళాశాల లో జరిగినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అబ్బాయి రెడ్డి మాట్లాడుతూ వివిధ కళాశాలల నుంచి ఎనిమిది జట్లు,ప్రోబబుల్స్ ఎనిమిది మంది పాల్గొన్నారని తెలిపారు.మొదటి స్థానం సెయింట్ థెరిస్సా (ఏలూరు), రెండో స్థానం జిబిఆర్ డిగ్రీ,పిజి కళాశాల (అనపర్తి), మూడో స్థానం ఎస్కెవిస్డీ మహిళా కళాశాల (తణుకు) సాధించినట్టు ప్రిన్సిపల్ చెప్పారు.ఎంపికైన జట్టు వచ్చే నెల 17 న అన్న యూనివర్సిటీ లో జరిగే ఆల్ ఇండియా టోర్నమెంట్ లో పాల్గొనడం జరుగుతుందని ప్రిన్సిపల్ అన్నారు.జట్టులో ఎస్ రమ,కె గాయత్రి, ఎమ్ నవ్యశ్రీ,కావ్య,ఏ జగలాంబిక, కనకదుర్గ, ఎమ్ తులసి,డి భవ్య శ్రీ దేవి, ఎన్ నవ్య శ్రీ లక్ష్మీ, జి పూజ ఉన్నట్టు తెలిపారు.స్టాండ్ బైస్ గా పి.లీలామణి,పి నాగ విన్య శ్రీ,బి జ్యోతి ఎంపిక అయ్యారని ప్రిన్స్ పాల్ అబ్బాయి రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంవివి రామారెడ్డి (మహేంద్ర), వివిధ కళాశాలల పిడిలు పాల్గొన్నారు.




# ఆర్ టి ఐ కమీషనర్ కు రావాడ నాగు శుభాకాంక్షలు


**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్ టి ఐ) కమీషన్ కమీషనర్ గా నియమితులైన వారిలో ఒకరైన బాధ్యతలు స్వీకరించిన వి ఎస్ కె చక్రవర్తి ని అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం బాధ్యతలు చేపట్టిన వట్టికూటి శరత్ చంద్ర కళ్యాణ్ చక్రవర్తిని రావాడ నాగు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# కన్నుల పండుగగా శ్రీమార్కండేశ్వర జయంతి



**జహీరాబాద్, భారతీయ వెలుగు జనవరి 21:**
బాలుడిగానే యముడిని జయించి, శివుని ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గుణ భక్త మార్కండేశ్వర జయంతి జహీరాబాద్ పట్టణంలో బుధవారం సాయంత్రం కన్నుల పండుగగా జరిగింది. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీమార్కండేశ్వర జయంతోత్సవ కార్యక్రమం లో మార్కండేశ్వర ప్రతిమను రథం పై ఆసీనులను చేసి భాజ భజంత్రీ ల మధ్య ఊరేగిస్తూ శోభాయాత్ర నిర్వహించారు. షోలాపూర్ జగదాంబ జీజావ్ ప్రతిష్టాన్ డోల్ తాషా పథక్ కు చెందిన 30 కళాకారుల బృందం భజంత్రీలు వాయిస్తూ ప్రదర్శించిన విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ శోభాయాత్ర మార్కండేశ్వర మందిరం నుండి ప్రారంభమై రాచన్నపేట్, హనుమాన్ మందిరం, ప్రధాన చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా భవాని మందిరం చేరుకొంది. అత్యంత వైభవంగా జరిగిన ఈ శోభాయాత్ర స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులుగడ్డం జనార్దన్ నేత్రుత్వంలో కొనసాగగా పద్మశాలి కార్యవర్గం సహాయ సహకారాలు అందించింది. శోభయాత్రను తిలకించడానికి పద్మశాలీయులతో పాటు పట్టణానికి చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీ గత ఉమ్మడి రాష్ట్ర పునర్వ వైభవ పరిపాలన సాగించేనా...???

» brs కాంగ్రెస్ బిజెపిపార్టీలో ఉన్న ప్రజా నాయకులు గత టిడిపి పార్టీ నాయకులే...!!!
» సంపాదించుకున్న సొమ్మును కాపాడుకోవడం కోసమే ప్రజా నాయకుల పార్టీల ఫిరాయింపులు ..!!!
» తెలంగాణ రాష్ట్రంలోమళ్లీ టిడిపి పార్టీ పరిపాలనను కోరుకుంటున్నారా..???



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 21**
ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గత 30 ..35 సంవత్సరాలక్రితం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలిన తెలుగుదేశం పార్టీ తిరుగులేని పరిపాలనగా సాగిందనిఆంధ్ర ప్రదేశ్ రాజధాని హైదరాబాద్ను ఎంతో అభివృద్ధి చేసిన ఘనత గతఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్ నగరాన్ని హైటెక్ సిటీ గా మార్చిన ఘనత టిడిపి పార్టీకి దక్కిందని తన ఆలోచనలతో హైదరాబాద్ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గతంలో టిడిపి పార్టీలో ఉన్న పలువురు ప్రజానాయకులే చెప్పుకోవడం జరుగుతుందని ప్రజా నాయకుల స్వార్థ రాజకీయం కోసం ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్లి తాము అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులు కాపాడుకోవడానికి కోసమే ఊసరవెల్లిలుగా రాజకీయం చేసి స్వార్థపర రాజకీయంతో ఉమ్మడి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన స్వార్థపర రాజకీయ నాయకులేనని పలువురు ఆరోపణలు చేస్తున్నారు సమాజం కోసం సేవలు చేస్తాము అని రాజకీయంలోకి వచ్చి వారికి రాబట్టుకున్నటువంటి అక్రమ ఆస్తులను రాబట్టుకొని ఎనలేని ఆస్తులను సంపాదించుకుంటూ అమాయక ప్రజలను మోసం చేయడమే తప్ప రాజకీయ నాయకులు ఏ ఒక్క నాయకుడు నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తాం అనే ఉద్దేశంతోనే కాకుండా వారు అక్రమ ఆస్తులను అమాయక రైతుల భూ స్థలాలను కబ్జాలు చేసుకుంటూ డబ్బు బలంతో నిరుపేదల ఆస్తులను అక్రమంగా కబ్జాలు చేసుకుంటూ తాము ఏదో ప్రజా నాయకులము అని చెప్పుకోవడమే తప్ప ఏ ఒక్క నిరుపేదకు అయిన సేవలు చేయలేని ప్రస్తుత రాజకీయ నాయకుల పనితీరు చెంపపెట్టుగా అర్థం చేసుకోవచ్చు ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు టిడిపి పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటం చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు టిడిపి పార్టీలో మంత్రి పదవి ఇవ్వకుంటేనే తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీని ఏర్పాటు చేసి 14 సంవత్సరాలు ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకోలు చేయడమే కాకుండా అమాయక తెలంగాణ రాష్ట్ర యువకులు నిరుద్యోగులు రైతులు పలుకుల యువకులు ఎంతో మంది అమాయకుల ప్రాణాలను బలి తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయితే తొలి ముఖ్యమంత్రిగా దళితుల్ని నియమిస్తాను అని చెప్పి కానీ రెండు పర్యాలుగా ముఖ్యమంత్రి పదవిని ఆశించి కేవలం కుటుంబ పరిపాలనని సాధించారని అందరికీ తెలిసిన విషయమే తెలంగాణ ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తాము అని చెప్పి ఓయూ విద్యార్థులతో ఎన్నో ఉద్యమాలను చేపట్టి ఓయూ విద్యార్థులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవ్వాలని తమ ప్రాణాలను బలంగా పెట్టి ఎన్నో ఉద్యమాలను చేసి పోలీసు లాటి దెబ్బలు లెక్కచేయకుండా తల్లిదండ్రుల కుటుంబ సభ్యుల మాటలు లెక్క చేయకుండా పగలు రేయి ఎండ వాన అనకుండా తెలంగాణ ఏర్పాటు కావాలని ఉద్యమాలలో పాల్గొని ఆకలి కేకలతో వారు పాలు కొంటేనే నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 13 సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో కూడా సరైన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాల పరిపాలించిన టిఆరచవతీతీచస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిమూడు సంవత్సరాలు నడుస్తున్న తరుణంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క నిరోధికి కూడా సరైన ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఏర్పాటు అయింది అంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వ జెండాను ఎగరవేయడం ఖాయమని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేస్తున్నారు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నే కాకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు నిర్వహిస్తే అందులో కూడా తెలుగుదేశం పార్టీ తరఫునుండి అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకొనే ప్రయత్నంలోనే తెలంగాణ రాష్ట్ర టిడిపి నాయకులు కృషి చేసే విధంగానే గత పది సంవత్సరాల పరిపాలన టిఆరచవతీతీచస్ ది మూడు సంవత్సరాలు నడుస్తున్న తరుణంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన మాటలు తూటాలుగానే మిగిలిపోయాయని మూడు సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఏ విధంగా ఇచ్చింది సరియైన సమయంలో రైతులకు రైతు భరోసా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వమని రైతులు ఇప్పటికే నాట్లు మొదలుపెట్టి పంట పెట్టుబడి కోసం అప్పులు చేసుకుంటున్నారని సంక్రాంతి ముందే రైతు భరోసా వేస్తామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడమే తప్ప ఇప్పటికీ రైతులకు వారి బ్యాంకు ఖాతాలో రైతు భరోసా పెట్టుబడి వేయలేని అసమర్థత పరిపాలనని రానున్న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహిస్తే కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో టిడిపి అభ్యర్థులను నిలబెట్టి గెలిపించే ప్రయత్నంలోనే ఉంటామని తెలంగాణ రాష్ట్ర టిడిపి ప్రజా నాయకులు తెలియజేస్తున్నారు

# అల్లకల్లోలంలో అందోలు-జోగిపేట మున్సిపాలిటీ రిజర్వేషన్లు




**-రసవత్తరంగా జరగనున్న ఎన్నికలు**
**-రిజర్వేషన్ కిరికిరితో సతమతమవుతున్న అభ్యర్థులు**
**-ఎవరి దారి ఎటు పోతుందో తెలియని అయోమయం**
**-గట్టు దాటేదెట్ల అంటున్న ప్రధాన పార్టీలు**
**-అందరిని పరేషాన్ చేస్తున్న ఎన్నికల ప్రక్రియ**






**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
సంగారెడ్డి జిల్లా అందోలు జోగిపేట మున్సిపాలిటీలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతూ రణరంగం అవుతుంది. ఒక దశలో చూస్తే ఎవరు ఎవరికి చెక్ పెట్టాలో తెలియని అయోమయం నెలకొంది. ఇది ఇలా ఉండగా ఈ మున్సిపాలిటీలో 20 వార్డులతో మమేకమైన సభ్యుల ఏర్పాటు కోసం అధికారులు అన్ని విధాలుగా ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ ఇక్కడి రిజర్వేషన్ల ప్రకటన మాత్రం అధికారులపై నిందలు మోపింది. ఈ నింద భరించే వారు ఎవరెవరో గత కొన్ని రోజులుగా అందోలు-జోగిపేట మున్సిపల్ రిజర్వేషన్లలో పలు ఊహాగానాలు వెలుగు చూస్తున్నాయి. కాగా జోగిపేట నడిబొడ్డున ఖద్దర్ కడక్ చూపించే లీడర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇలాఖలో అయన ప్రధాన అనుచరులకు మాత్రం ఒక్కసారిగా జ్వరం పుట్టుకుంది. ఆరోగ్య మంత్రి సేవలు వారికి ఎలా అందుతాయో తెలియదు కానీ రాజకీయ ఇతివృత్తంలో ఇదో మైలురాయి. ఆరోగ్య శాఖ మంత్రి ఇలాఖలో మున్సిపల్ ఎన్నికల్లో అసక్తిరేపుతుంది. ఎందుకంటే ఇటీవల అందోలు గడ్డపై ఉన్న అధికార పార్టీ కార్యాలయంలో ఆశావహులు, అభ్యర్థిత్వానికి చూపే తపన దారి తప్పడంతో క్రమశిక్షణ కోల్పోయింది. మంత్రి కనుసన్నుల్లో అనుచరులు, అభ్యసత్వానికి చూపే తపన దారి తప్పి క్రమశిక్షణ కోల్పోయిందని పలువురు అంటున్న నిజం. మంత్రి కనుసన్నల్లో ఉండే వారే క్రమశిక్షణ తప్పి దుర్భాషలకు దిగారు. రిజర్వేషన్ల ప్రక్రియ వెలువడిన ప్రకటనను వారు అధికార పార్టీ మత్తులో ఆ పార్టీ ప్రతిష్టను బజారుకీర్చారు. జోగిపేట నడిబొడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలకు విఘాతం కలిగించేలా చేశారు. కేవలం 20 వార్డుల నాయకులు మంత్రికి పరేషాన్ చేసినా బాగోతం ఇది. మంత్రి సఖ్యతతో, సయోధ్యతో వ్యవహరిస్తూ తమ క్యాడర్ ను ఇక్కడ పదులపరుచుకోవడంలో ఆయనకు కొద్దిగా ఇరకటం అయిందని చెప్పవచ్చు. ఎంతో కాలంగా జెండాలు మోసిన కార్యకర్తలు మంత్రి కనుసన్నుల్లో పనిచేస్తూనే పార్టీ ఫిరాయించిన నేతలు మంత్రి రాజకీయ చతురత వాడడం ఇక్కడి మంత్రి బాధ్యతను గుర్తుచేస్తుంది అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. దశాబ్ద కాలంగా దామోదర్ రాజనర్సింహ ఉపముఖ్యమంత్రిగా వెలిగిన రోజులలో ఈ నియోజకవర్గానికి ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఆయన చెక్కు చెదుర లేదు. గెలిచినా ఓడిన ప్రజాజీవనమే సంకల్పం అంటూ కార్యకర్తలకు పదే పదే పిలుపు నిచ్చిన మంత్రికి ఈ పురపాలక ఎన్నిక తలకు మించిన భారమైంది. ఎందుకు... నాయకత్వ లోపమా లేక కార్యకర్తల సమన్వయ లోపమా నాయకుల అసంతృప్తి అన్నది అంతుచిక్కని ప్రశ్న.

# కొంతాన్ పల్లిలో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించిన

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన**
**- గ్రామ సర్పంచ్ చింతలవిజయ వెంకట్రాంరెడ్డి**



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 21**
మెదక్ జిల్లాశివంపేట్ మండల్ కొంతాన్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా కొంతాన్ పల్లి క్లస్టర్కు చెందిన గ్రామాల క్రీడా పోటీలను నేడు ఘనంగా ప్రారంభించారు. శివంపేట్ మండల్ తాజా మాజీ పిఏసిఎస్ చైర్మన్ శ్రీ చింతల వెంకట్ రామ్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ యువత క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు.
అనంతరం కొంతాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి పరిశీలించారు. భోజన నాణ్యత, సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకుని, పిల్లలతో కలిసి భోజనం చేశారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నిర్భయంగా చెప్పాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బొల్లారం కుమార్, గొల్ల యాదగిరి, వడ్ల లక్ష్మణ్, చాకలి శ్రీనివాస్, జంగం భూమలింగం, నాగరాజు తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలను సంరక్షించాలి

**- పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలల నుంచి కోడెలను తీసుకువెళ్ళే రైతులు వాటిని సంరక్షించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో అర్హులైన రైతులకు బుధవారం 103 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ హాజరై రైతులకు అందజేశారు. వ్యవసాయ భూమి ఉందా? ఇప్పటికే పశువులు ఉన్నాయా అని పలువురు రైతులను ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ కోడెల కోసం ప్రకటన జారీ చేశామని, ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. గత, ప్రస్తుత ఆన్లైన్ దరఖాస్తులు మొత్తం 238 ఉన్నాయని వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, పశు సంవర్ధక, ఆలయ అధికారులు దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలు మరోసారి తనిఖీ చేసిన తరువాతే కోడెలను పంపిణీ చేశామని తెలిపారు. రైతులకు తిప్పాపూర్ గోశాలలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి కోడెలను రాజన్న ప్రసాదంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వాటికి గడ్డి, దాణా అందజేస్తూ సంరక్షించాలని సూచించారు. పంపిణీ చేసిన కోడెలను వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ అధికారులతో తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, గోశాల బాధ్యులు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనుల కోసం స్టోన్ పరిశీలన

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో భాగంగా బుధవారం నిర్మాణానికి వినియోగించనున్న స్టోన్ను సివిల్ ఇంజనీర్ ఎం.ఎస్ శంకర్, స్థపతి పి.గణేశన్ తో పాటు కాంట్రాక్టర్ జగన్ మోహన్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోటప్పకొండ బల్లికుర్వ ప్రాంతానికి వెళ్లి అక్కడి నుంచి తీసుకురానున్న స్టోన్ నాణ్యతను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో చేపట్టే ఉద్దేశంతో, ఈ స్టోన్ నమూనాలను ఐఐటి చెన్నైకి పంపించి నాణ్యత పరీక్షలు (టెస్టులు) నిర్వహించనున్నట్లు ఇంజనీర్ తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# స్వీయ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరి


**- జిల్లాలో నో హెల్మెట్ -- నో పెట్రోల్ పకడ్బందీగా అమలు**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**






**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారుల ప్రాణ నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నో హెల్మెట్ -- నో పెట్రోల్ నిబంధనను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ యజమానులు, సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని అవగాహన కల్పించి, ప్రతి పెట్రోల్ బంక్ వద్ద నో హెల్మెట్ -- నో పెట్రోల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని, ముఖ్యంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# న్యాయవాదికి శాలువాతో సన్మానం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ భావన ఋషి సమాజ సేవా పద్మశాలీ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన న్యాయవాది దూస రఘు ను బుధవారం బార్ హాల్లో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సంపత్ గౌడ్, సుంకపాక నవీన్, బొడ్డు గంగరాజు, బీమా మహేష్ బాబు, మారు మొఖం అనిల్ కుమార్, తదితరులున్నారు.

# మంథని చరిత్రను రూపుమాపే ప్రయత్నం చేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్?...

- సొంత కుటుంబంపేరు కోసం కోట్ల నిధులు వృధా చేస్తుండు
- చరిత్రను కాపాడాలంటూ మేధావులకు లేఖలు రాస్తున్నా
- నిలదీయకపోతే మంథని మూలాలను మట్టిలో కలిపేస్తడు
- రూపురేఖలుమార్చి తండ్రి పేరు పెట్టాలని కుట్ర చేస్తుండు
- అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదు
- తమ హాయాంలో ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి చేశాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని జనవరి 21**
మన పూర్వీకులు పొందుపర్చిన మంథని పట్టణాన్ని ద్వంసం చేసి చరిత్రను రూపుమాపేందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ తాత ముత్తాతల కాలం నుంచి మంథనికి ఒక చరిత్ర ఉందని ఆ రోజుల్లోనే ఏది ఎక్కడ ఉండాలో ఆలోచన చేసి పొందుపర్చిండ్లని తెలిపారు. మంథని పట్టణ పరిధి అబాదీ స్థలంలో ఉందని పరిధి దాటితేనే రెవెన్యూ స్థలం మొదలవుతుందన్నారు.ఆనాడు టౌన్ మున్సిపాలిటిగా ఉన్న సమయంలో చైర్మన్?గా సువర్ణ చంటయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా గులుకోట శ్రీరాములు ఉండేవారని, అలాంటి గ్రామాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసే విధంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తన సొంత కుటుంబం పేరు కోసం ఆయన తండ్రి పేరు పెట్టుకోవడానికి వందల కోట్లను వృధా చేస్తూ మంథని చరిత్రను మట్టిలో కలుపే ప్రయత్నం ప్రారంభించారని అన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రయత్నాలను, కుట్రలను అరికట్టాల్సిన బాధ్యత ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనాడు మున్సిపాలిటీని తీసేసి పక్కకు కదుతాండ్లని, ప్రస్తుతం మున్సిపాలిటి కార్యాలయానికి వెళ్లకుండా అన్నీ ఆన్‌లైన్‌లోనే చేసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చరిత్ర ఉన్న మున్సిపాలిటీని అక్కడి నుంచి తొలగించడం, సివిల్ ఆస్పత్రిని చెరువులో నిర్మించడం, జడ్జిల క్వాటర్లనుకూలగొట్టడం,ఆర్అండ్?బీ గెస్ట్ హౌస్‌ను ఎక్కడో నిర్మించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మంథనిలో ఉన్న మా చరిత్రను చెడిపేసి దుద్దిళ్ల కుటుంబ చరిత్రను రాసుకోవడానికి ఇవ్వాల చరిత్ర కల మంథనిని రూపుమాపుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ విషయంలో పట్టణంలో ఉన్న మేధావులకు లెటర్లు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. నూతనంగా రింగ్?రోడ్ నిర్మాణం చేపట్టి దానికి శ్రీపాద రింగ్?రోడ్ అనిపేరు పెట్టిండ్లని, దానితో ఎవరికి అవసరం ఉంటదో ఎవరికి ప్రయోజనం చేకూర్చుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు ఉచితంతో వ్యాపారాలు క్షీణించి పోయి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఈ రింగ్?రోడ్‌తో ఇంకా ప్రమాదం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మంథని ప్రజలు, సీనియర్ సిటిజన్లు నోరు మెదక పోతే మంథని చరిత్రను మట్టిలోకలుపతారని, ఎంతసేపు తన తండ్రి పేరు పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తండ్రికి ఒక చరిత్ర లేదని, ఒక ఊరును పొందుపర్చలేదు... ట్యాంక్ కట్టలేదు ఆకలి తీర్చడానికి ఇండస్ట్రీ ప్యాక్టరీ కంపెనీ పెట్టలేదు అయినా వాళ్ల తండ్రి పేరు మాకు ఎందుకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నడో అర్థం కావడం లేదన్నారు. తాను మంథనిలో ఉన్న మేధావులు, సీనియర్ సిటిజన్‌లైన గంగాధర్ సార్?, సీనియర్ న్యాయవాది సువర్ణ చంద్రశేఖర్?, నాటి టౌన్ మున్సిపాలిటి చైర్మన్ మాదాటి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాశ్ అడ్వకేట్
ప్రభాకర్‌రెడ్డి, గంగాశంకర్?, వార్డు మెంబర్?గా పని చేసిన అట్టెం మల్లయ్య, తాటి బుచ్చయ్య, రిటైర్డ్ అధికారి కుక్కడపు రామయ్య, పత్రికారంగంలో సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ న్యాయవాది అవధానుల రమేష్‌బాబు, లైన్?గడ్డలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగి బాబాయ్?, వార్డు మెంబర్?గా పని చేసిన పినగాని రాజమల్లుకు స్వయంగా తమ నాయకులు కలిసి లేఖలు అందిస్తారని తెలిపారు.మంథని చరిత్ర గురించి దుద్దిళ్ల శ్రీధర్‌ను నిలదీయకపోతే మన మూలాలు తీసిపారేస్తూ వందల కోట్లు వృధా చేస్తూ స్థలాలను వృధా చేస్తాడన్నారు. తాజాగా ఆర్అండ్?బీ, ఐబీ కార్యాలయాలు లేకుండా చేసిండన్నారు. ఆనాడు తమ హాయాంలోమంథని అభివృద్ధిలో ఎవరికి ఇబ్బంది పెట్టలేదని, రింగ్?రోడ్డు నిర్మాణంలోఒక్క ఇల్లు పోకుండా నిర్మించామన్నారు. గ్రౌండ్‌ను తీర్చిదిద్దామని, ఇంటర్నేషనల్ స్థాయిలో చేయాలనే ఆలోచనతో ప్లాట్ ఫాంలు తయారు చేశామన్నారు.బర్రెకుంటను తీసేసి స్టేడియం చేయాలని ఆనాడు ఇదే ఎమ్మెల్యే చూస్తే బర్రెకుంట కాదని అంబేద్కర్ నగర్ కుంట అని దానిని అభివృద్ధి చేసేందుకు బన్నెచెరువుకు లింక్ చేసి నీళ్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. కూచిరాజ్?పల్లి గొల్లగూడెం బోయిన్‌పేటను అభివృద్ధి చేయాలని చూశామన్నారు. ఇప్పుడు మంథని గ్రామ రూపురేఖలు లేకుండా పట్టణాన్ని ద్వసం చేయాలని చూస్తున్నాడని, 80ఏండ్ల పైబడి ప్రజాజీవితంలో ఉద్యోగ రంగంలో పని చేసి అనుభవం ఉన్న వాళ్లు స్పందించాలన్నారు. మనం నోరు విప్పకపోతే మంథని పేరును దుద్దిళ్ల శ్రీపాద పేరు పెట్టే ప్రమాదం ఉందని, అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మున్సిపల్ నూతన కమిషనర్ గా కె.సంపత్ కుమార్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ నూతన మున్సిపల్ కమిషనర్ గా కే సంపత్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న గోనె అన్వేష్ ను ప్రభుత్వం మంచిర్యాలకు బదిలీ చేసింది ఆయన స్థానంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న కే. సంపత్ కుమార్ ను వేములవాడ మున్సిపల్ కమిషనర్ గా నియమించింది.



## మెదక్ రామాయంపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన

- మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 21**
మెదక్ జిల్లామెదక్, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నాడుముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. మెదక్,రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



మెదక్,రామాయంపేట మున్సిపాలిటీలు వార్డు అభ్యర్థులుగా పోటీ చేయాల్సిన వారు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవాలని సర్వే ఆధారంగానే టికెట్ కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డలకు ఇన్చార్జిలు నియమించి గెలుపు గుర్రాలకే టికెట్టు కేటాయించడం జరుగుతుందని ఎవరైనా లోపాయికారా ఒప్పందంతో పార్టీకి ద్రోహం చేయాలని చూస్తే వారిని సహించేది లేదని వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల నమ్మకంతో మెదక్,రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రామాయంపేట మండలంలో సుతార్ పల్లి సర్పంచ్ మద్దూరి సునీల్, శివాయపల్లి సర్పంచ్ మమత రవిలతో పాటు పలువురు బిఆరచవతీచస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్, బ్లాక్,పట్టణ, మండల అధ్యక్షులు, మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు తక్షణ సహాయం అందించిన త్రిష దామోదర్ రాజనర్సింహ



**భారతీయ వెలుగు , అందోలు (జనవరి 21)**
అందోలు నియోజకవర్గం పుల్కల్ మండల్ రాయిపాడ్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ (తండ్రి ) మంగళవారం మృతి చెందిన విషయాన్ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు త్రిష ఉదయ్, దృష్టికి తీసుకెళ్లారు. తక్షణ సహాయంగా అంత్యక్రియల నిమిత్తం 20,000వేల రూపాయల నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు రవీందర్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాణిక్యం, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు, జహీద్, పెద్దరెడ్డిపేట్ గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రభు, రాయపాడు గ్రామ అధ్యక్షుడు హైమద్ మాజీ సర్పంచ్ నర్సింలు,శీను, తదితరులు పాల్గొన్నారు

# అందరి దృష్టి ఆ వార్డు పైనే...

- ప్రతిష్టాత్మకంగా మారిన జోగిపేట 20వ వార్డు

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
పురపాలక సంఘాల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేటలో రాజకీయం వేడెక్కింది. ఎప్పటినుంచో పోటీ చేయాలని ఆశించిన కొందరు ముందుగానే ఆయా వార్డుల్లో పనులు చేశారు. తీరా రిజర్వేషన్ల ఫలితాలు ప్రకటించిన తర్వాత రిజర్వేషన్లు తారుమారు కావడంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది. ఎలాగైనా పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో పక్కవార్డుల్లో పోటీ చేయటానికి, లేదా కుటుంబ సభ్యులను పోటీ పోటీ చేయించేందుకు పావులు కదుపుతున్నారు. అందోలు- జోగిపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులు ఉన్నాయి. జోగిపేటలో 15 వార్డులుండగా అందోలులో 5 వార్డులు ఉన్నాయి. కానీ జోగిపేటలోని 20వ వార్డుపైనే అందరి దృష్టి పడింది. ఈ స్థానంలో



ప్రముఖ బిల్డర్ పట్లోళ్ల సురోత్తంరెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి రంగం సిద్ధం అయింది. మంత్రి ఆశిస్సుల కోసం ఆయన వేచి చూస్తున్నారు. అదే వార్డుకు చెందిన వ్యక్తి కావడం అందులో రిజర్వేషన్ కలిసి రావడంతో పోటీకి సై అంటున్నాడు..కాదు కాదు రంగం సిద్ధం చేసుకున్నాడు. జోగిపేట ప్రాంతానికి ఆయన రియలచవతీచస్టేట్ వ్యాపారిగా అందరికీ సుపరిచితుడు. అంతేకాదు పేద ప్రజలకు, ఆపద వస్తే ఆదుకోవడంలో ఆపద్బాంధవుడు అనడం అతిశయోక్తి కాదు. గత కొంత కాలంగా 20వ వార్డులో చిన్న, చిన్న సమస్యలకు ఆయన సహకరిస్తూ వస్తున్నాడు. అలాగే వినాయకచవితి, దేవీ నవరాత్రులు లాంటి పర్వదినాలకు తనవంతుగా సాయం చేస్తూ ఆకర్షించుకున్నాడు. ప్రత్యేకంగా వార్డులోని స్వామి వివేకానంద యూత్, వాసవియూత్ సంఘాల యువకులు ఇపుడు ఆయన్ని కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు ఒత్తిడి చేస్తున్నారు. అంతేకాకుండా ఆ యువకులు ముందస్తుగా వార్డులో ప్రచారం సైతం మొదలు పెట్టారు. నామినేషన్ వేయడానికి కావల్సిన సర్వం సిద్ధం చేస్తున్నారు.
ఇదిలా ఉండగా కాలనీ వాసులు కూడా ఆయనకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నారు. ఆయన రంగంలోకి దిగటంతో పోటీ చేయాలని కొద్దిరోజులుగా ఎదురు చూస్తున్న వారు పోటీ చేయడం విరమించుకున్నారు. సురోత్తం రెడ్డి రంగంలోకి దిగడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత కలిసి వచ్చే అవకాశాలున్నాయని రాజకీయ విశ్వేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఎన్నికలస్తే పథకాలు గుర్తుకు వచ్చే

**భారతీయ వెలుగు మంథని ప్రతినిధి జనవరి 21**
రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల వేళ ఇందిరా గాంధీ చిరలపంపిని బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలలకు ఇచ్చే చీరలను మున్సిపల్ ఎన్నికల ముందు ఇవ్వడం వెనుక అంతర్యం ఏమిటోననని పలువురు అనుకుంటున్నారు ఎన్నికలు వస్తే తప్ప పథకాలు గుర్తుకు వస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కి ఓటమి భయం పట్టుకుందని ప్రజల మీద




ప్రేమ ఉంటే దసరా పండుగ సందర్భంగా మహిళలలకు బతుకమ్మ అదే ముందుచీరలు పంపిణీ చేయొచ్చని అలా చేస్తే ప్రజలకు కేసీఆర్ గుర్తుకు వస్తాడని కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని మహిళలు అంటున్నారు.

## జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

- మంత్రి ఇలాకాలో మెరుగైన వైద్యం అందించాలి
- తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్
- కమిషనర్ ఆదేశాల మేరకు.. డిసిహెచచవతీచస్ షరీఫ్
- హుటా హుటిన జోగిపేట ఆసుపత్రి తనిఖీ

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ బుధవారం జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసు ప్రవర్తన ఎవరు కూడా చేయకూడదని వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఇది స్వయంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇలాకాలోని ఆసుపత్రి కావున ఇక్కడ విధులు నిర్వహించే డాక్టర్లు సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండి ఇక్కడికి



వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అన్నారు. రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పన్నారు. ఆయన వెంట ఆరచవతీచంవో అశోక్, వైద్యులు ,సిబ్బంది ఉన్నారు. కమిషనర్ అజయ్ కుమార్ జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి డిసి హెచచవతీచస్ షరీఫ్ రాత్రి 8 గంటల సమయంలో



ఆస్పత్రికి విచ్చేసి అన్ని వార్డులను కలియ తిరుగుతూ రోగులతో నేరుగా మాట్లాడుతూ ఇక్కడ అందుతున్న వైద్య ఆరోగ్య సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు సిబ్బంది ఎవరు కూడా వైద్య పట్ల నిర్లక్ష్యం చేయకూడదని.. చేస్తే చర్యలు తప్పవు అన్నారు. డాక్టర్ల కొరత తక్కువగా ఉంటే సంబంధిత మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా డాక్టర్లను జోగిపేట ఆసుపత్రికి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆసుపత్రిలో పనిచేసే పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, సిబ్బంది ఆస్పత్రికి వచ్చి వారితో మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.

## సికింద్రాబాద్ ను జిల్లా చేయాలని కేటీఆర్ మాట్లాడితే నవ్వొచ్చింది: కవిత

బీఆరచవతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తన సోదరుడు కేటీఆర్‌పై జాగృతి చీఫ్ కవిత సెటైర్ వేశారు. సికింద్రాబాద్‌ను జిల్లా చేయాలని కేటీఆర్ మాట్లాడితే చూసి నవ్వొచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముచ్చర్ల సత్యనారాయణ బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు.
ఇక.. సికింద్రాబాద్ ను జిల్లా చేయాలని కేటీఆర్ ధర్నా చేశారని.. కానీ అధికారంలో ఉన్న పదేళ్లు బీఆరచవతీచస్ ప్రభుత్వం సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదని విమర్శించారు. బీఆరచవతీచస్ హయాంలో సికింద్రాబాద్ జిల్లా కోసం పోరాడిన వారిని అణిచివేసి జైల్లో వేశారని ఆరోపించారు.

# చెదిరిన కల.ఆగిన వైద్య గుండె. డాక్టర్ రోస్లిన్

**భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 21**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోతల్లిదండ్రుల కలలు కన్నీళ్లుకళ్లముందే కన్న బిడ్డది ఆగిన శ్వాస 27 రోజులుగా మృత్యువుతో పోరాడుతూ ఓ యువ వైద్యురాలి కన్నుమూత డాక్టర్ అయిన బిడ్డను చూసి మురిసిన మూన్నాళ్ళకే ఆ తల్లిదండ్రుల కలలు ఆవిరై కన్నీళ్లు పెట్టాయి.బిడ్డను డాక్టర్ ను చేయాలని కష్టపడి చదివించారు. మెడికల్ కళాశాలలో ఎండి చదువుతుండగా ఇంతలోనే గుండెపోటుకు గురై 27 రోజులుగా హాస్పిటల్లో మృత్యువుతో పోరాడతూ వారి ముందే తుది శ్వాస విడిచిన విషాదఘటన ఇవాళ చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్లితే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మోతె ప్రేమ్ కుమార్ యశోద దంపతుల పెద్ద కుమార్తె రోస్లిన్ (27) రష్యలోని ఎంబీబీఎస్ పూర్తిచేసి సిరిసిల్ల ఏరియా ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు వైద్యం అందించింది. చదువుతున్న సమయంలోనే రాజన్నపేటకు చెందిన సాయిబాబాతో మతాంతర



ప్రేమ వివాహం చేసుకుంది. అనంతరం ఎండి హైద్రాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో బయోకెమిస్ట్రీ రెండో సంవత్సరం పూర్తి కావస్తుంది. ఇంతలోనే గర్భం దాల్చడంతో వారి ఇంట్లో మురిసిపోయారు.కానీ ఆ మురిపం మూడు నెలలకే మృత్యువు కబలించింది.గత డిసెంబర్ లో జ్వరం రావడంతో ఇంటికి వచ్చి మందులు వాడుతుంది. అదే నెల 24 న ఇంట్లో కుర్చీలో కుసున్నప్పుడే ఒక్కసారిగా ఊపిరి ఆగిపోవడంతో వెంటనే ఇంట్లో వారు సిపిఆర్ చేసి స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు.డాక్టర్లు సుమారు 40 నిమిషాల పాటు సిపిఆర్ చేసి శ్వాసను అందించి మెరుగైన వైద్యానికి హైద్రాబాద్ లోని ఓప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి అక్కడ 4 రోజులు చికిత్స అందించారు.సుమారు రూ.7లక్షల వరకు ఖర్చుచేశారు.రికవరి కాకపోవడంతో తిరిగి ఎల్లారెడ్డిపేటకు తీసుకు వచ్చి చికిత్స అందించారు. మళ్లీ హైదరాబాదులోని మరో హాస్పిటల్లో చేర్పించారు. చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు పేదలకు వైద్యం అందించాలని తన కూతురు తపన చెదిరిందని గుండెలు అవిసేలా రోదించారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

# కేంద్రీయ విద్యాలయం ద్వారా గుణాత్మక విద్య,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 21, 2026:**

కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన గుణాత్మక విద్య అందించబడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరుగుతూ ఉంటాయని, ఈ నేపథ్యంలో వారి పిల్లలకు విద్యా సంవత్సరంలో ఆటంకం కలగకుండా ఈ విద్యాలయాల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి నిర్ణీత సీట్లు కల్పించడం జరిగిందని, సీట్ల ఎంపికలో పూర్తి పారదర్శకంగా లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ,



సైనిక్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంగీతం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు, చిత్రలేఖనం ఇతర విభాగాలలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలలో విద్యాభ్యాసించిన విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ అద్భుతాలు సృష్టించగలరని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, కష్టపడి పని చేయడం, టీం వర్క్ అలవాటు అవుతుందని తెలిపారు. ఇతర పాఠశాలలతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యా విధానాలు వేరుగా ఉంటాయని తెలిపారు. విద్యాలయ భవనాలలో పూర్తి సౌకర్యాలు కల్పించబడి, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే భావితరాలను తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రీ స్కూలింగ్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని, విద్యాలయంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరిగిందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థికి



సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, అన్ని రంగాలలో క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు మాత్రమే కాకుండా అందరితో స్నేహభావంతో కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. బాలల సంరక్షణ కొరకు 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న కార్పొరేటర్

**భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 22**

కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ జన్మదిన వేడుకలు గాయత్రి నగర్ లోని చంద్ర గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ , ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ బాలాజీ నగర్ మాజీ కార్పొరేటర్ బాబురావు హాజరయ్యారు. అలాగే డివిజన్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.




ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మాట్లాడుతూ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు అందరూ తనను ఎంతగానో ఆదరిస్తూ, అండగా నిలుస్తున్నందుకు తాను ఎంతో రుణపడి ఉన్నానని తెలిపారు. అలాగే ఎప్పుడూ ప్రజల సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తూ, అల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండి, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, పిల్లి తిరుపతి, జాహేద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, పార్వతమ్మ, ముత్యాల దుర్గ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# యస్.టి.యు జమ్మికుంట మండల శాఖ 2026-క్యాలెండర్ ఆవిష్కరించిన యం.ఇ.ఓ

- **ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో యస్.టి.యు ముందంజ**

**భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 జనవరి**

జమ్మికుంట మండల విద్యాధికారినీ శ్రీమతి యం.హేమలత ఈరోజు బుధవారం రోజున జమ్మికుంట ఎం.ఆర్.సి కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారినీ ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యలను



పరిష్కరించడంలో యస్.టి.యు ఉపాధ్యాయ సంఘం ముందు ఉందని అభినందించడం జరిగింది. అదేవిధంగా విద్యా పరంగా మరియు క్రీడా విషయాలలో జమ్మికుంట మండలం ముందు ఉండాలని సూచించడం జరిగింది. జమ్మికుంట మండలం యస్. టి.యు అధ్యక్షులు యం.నాగరాజు మాట్లాడుతూ జి.పి.యఫ్ పెండింగ్ బిల్లులను మరియు సి పి ఎస్, డి.ఎ.(కరువు భత్యం) ను వాయిదా పద్ధతిలో కాకుండా ఏక మొత్తంగా సత్వరమే ప్రభుత్వం చెల్లించాలని పెండింగ్ డి.ఎ. లను ప్రకటించాలని "డిమాండు చేసినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యం.డి.రజాక్ పాషా, జిల్లా కౌన్సిలర్లు పురుషోత్తం మూర్తి, రాజిరెడ్డి, రఘు, భాస్కర్ రెడ్డి, మండల ఆర్థిక కార్యదర్శి సమ్మయ్య మండల ఉపాధ్యక్షులు రాజు, అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి, కార్యవర్గ సభ్యులు దొంత రవి,వంశీకృష్ణ శైలజ స్వప్న కుమారి, అరుణ బోనాల శ్రీనివాస్, తిరుపతి, అశోక్ కుమార్, సారంగం, వేణుగోపాల్, మహేందర్ , రజిత ,లహరి, సంధ్యారాణి, సంధ్యాకాంతం, రాహుల్,. సుమయిర,. సి.ఆర్.పి. తిరుపతి, రాంబాబు, శ్రీనివాసు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం.. ఒకరు మృతి

కుత్బుల్లాపూర్: జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ కుటుంబం ఆత్మహత్యకు యత్నించగా.. ఒకరు మృతి చెందారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విజయనగర్ కాలనీకి చెందిన సతీశ్‌కుమార్‌కు భార్య ఆమని, కుమారుడు నితీశ్, కుమార్తె శ్రీజావళి ఉన్నారు. కొంతకాలంగా సతీశ్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. దీంతో మనస్తాపానికి గురైన సతీశ్ దంపతులు.. రెండ్రోజుల క్రితం పుట్టుకతోనే దివ్యాంగురాలైన కుమార్తె శ్రీజావళి(18)ని చంపేశారు.

# జైపూర్ ఎస్సైగా జి. రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ,,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 21:**

జైపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై గా జి. రాజశేఖర్ బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ మాట్లాడుతూ జైపూర్ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి స్థానిక పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని, గంజాయి, అక్రమ మద్యం, పేకాట, సంఘ విద్రోహ చర్యలపై ఉక్కు పాదం మోపుతామని, ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి




తీసుకురావాలని, అసాంఘిక కార్యకలాపాల చర్యలపై ప్రజలు పోలీసు వారికి సమాచారం అందించాలని పోలీసులు ఉన్నదే ప్రజల కోసం అని, చట్టం ముందు అందరూ సమానమే అని అన్నారు

# పెద్దవేడు గ్రామంలో అమెజాన్ కంపెనీ సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు

**చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

**షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా భారతీయ వెలుగు న్యూస్ జనవరి 21**

పెద్దవేడు గ్రామంలో అమెజాన్ కంపెనీ వారి సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్‌వాడీ భవనం, ప్రీ--ప్రైమరీ స్కూల్ భవనం, ఓపెన్ జిమ్, స్ట్రీట్ లైట్లు, సీసీ కెమెరాలు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తం అని చెప్పడం జరిగింది. అందులో భాగంగా అంగన్వాడీ భవనం , స్కూల్ భవనం కొరకు భూమి పూజలు నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చక్కటి రాజా సులోచన,(దేవేందర్ రెడ్డి) డిప్యూటీ సర్పంచ్ రవి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా లిఅమెజాన్ కంపెనీకి చెందిన లితెలంగాణ జోనల్ మేనేజర్ తాతజీ గారు, సురేష్ గారు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ అభివృద్ధికి



దోహదపడే విధంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# దుమాల లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 21**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అందె సతీష్ గారి ఆధ్వర్యంలో చెక్కులు అందజేయడం జరిగింది. లబ్ధిదారులు.మానాల స్వప్న 47500

బాస రవితేజ లకు 33000 బద్దిపడిగే లక్ష్మరెడ్డి 10000 రూపాయల సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పంపిణి చేశారు,

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కదిరే రజిత శ్రీనివాస్ గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు అనవేని రవి యాదవ్,వార్డ్ మెంబర్లు రామిండ్ల రజిత, స్వామి సీనియర్ నాయకులు మొగుళ్ళ మధు కర్రోళ్ల రాజు ధర్మారపు రవి మల్యాల ఎల్లం కురుకుంట్ల దావీద్ చిట్యాల రాజు తదితరులు పాల్గొన్నారు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గారికి మండల అధ్యక్షులు సద్ది లక్ష్మరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు

# భీమారం ఎస్సైగా ఏ. రాజేందర్ బాధ్యతల స్వీకరణ,,

**భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 21:**

భీమారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఏ. రాజేందర్ బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు, గతంలో ఇక్కడ పనిచేసిన కె. శ్వేత రామగుండం విఆర్ కు బదిలీ కావడం జరిగింది, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ భీమారం మండలంలోని 11 గ్రామాలను సందర్శించి స్థానికంగా ఉన్న పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ నిషేధిత కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చట్టం ముందు అందరూ సమానమే అని, అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని ప్రజలు పోలీసు సిబ్బందికి అందించాలని అన్నారు,




# రైతు రక్షణ సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్

- **టీఆర్ఆర్ఎస్ నీ అభినందించిన అడిషనల్ కలెక్టర్ ఎన్ రవికుమార్**
- **టీఆర్ఆర్ఎస్ ఉమ్మడి కరీంనగర్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ హింగే**

**ఎల్కతుర్తి జనవరి 21**

రైతుల సమస్యల పరి ష్కారానికి విశేషంగా తమ వంతు కృషి చేస్తున్న టీఆర్ఆర్ఎస్( తెలంగాణ రైతు రక్షణ సమితి) ను హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్ .రవికుమార్ అభినందించారు. బుధవారం రైతు రక్షణ సమితి నాయకులతో కలిసి ఆయన ఆఫీసులో రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో



రూపొందించిన -2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ హింగే, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి అంబీరు శ్రీనివాస్, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి కె మాధవరావు, పరకాల అధ్యక్షుడు మధుకర్ పాల్గొన్నారు.

